# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 30, జనవరి 2023 | 16 పేజీలు








## యాదాద్రికి భక్తుల తాకిడి



2లో...

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారిని ఆదివారం సెలవురోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు క్యూలైన్‌లో భక్తులు ఉన్నారు. ధర్మ దర్శనంకు మూడు గంటలు, విఐపి దర్శనానికి గంట సమయం పట్టింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు చర్యలు చేపట్టారు.

## కన్నుల విందుగా.. కల్యాణం

- శివనామస్మరణతో మార్మోగిన చెర్వుగట్టు
- అంచనాలకు మించి వచ్చిన భక్తులు
- ప్రభుత్వం నుండి పట్టు వస్త్రాలు సమర్పించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే

**నార్కట్‌పల్లి, జనవరి 29 ప్రభాతవార్త**

తెలగాణ శ్రీశైలంగా విరాజిల్లుతూ భక్తుల కొంగుబంగారంగా నిలుస్తున్న సుప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగవైభవంగా కొనసాగుతున్నాయి. పరశురాముడు స్థాపించిన పరమేశ్వరునికి మరెక్కడా లేని విధంగా రథసప్తమిరోజు శివపార్వతుల కళ్యాణోత్సం ప్రత్యేకంగా ఉన్న క్షేత్రంలో నిర్వహిస్తున్న ఉత్సవాలలో భాగంగా ఆదివారం తెల్లవారుఝాము బ్రహ్మముహూర్తంలో ఆదిశక్తి పార్వతీ దేవి లయకారుడు రామలింగేశ్వర స్వాముల కళ్యాణమహోత్సవంశైవాగమ శాస్త్ర ప్రకారంగా వైభవంగా కన్నులవిందుగా నిర్వహించారు.

2 లో..



## ఫలించని భూ రికార్డుల ప్రక్షాళన

- చేతిరాతల పహాణి నమోదుకు చేతులేత్తిన అధికారగణం
- అన్నదాతలకు లభించని ఐదేళ్ల పహాణి రికార్డులు
- నిత్యం గందరగోళంగా మారుతున్న రెవిన్యూ శాఖ
- విధానపరమైన నిర్ణయాలు ప్రక్షాళన జరగాల్సిందే





**గుండాల, ప్రభాతవార్త:** రెవెన్యూ శాఖలో చేతిరాతల పహాణి నమోదుకు చాప చుట్టడడం.. భూమి కౌంటర్లు ఎత్తేయడం.. మీ సేవలో దొరకాల్సిన కంప్యూటర్ పహాణి రికార్డులు తొలగించడం, ధరణి వెబ్‌సైట్‌కు శ్రీకారం చుట్టడడంతో గ్రామాల్లో మరిన్ని సమస్యలకు తెరలేపినట్లయింది. ఇదిలా ఉంటే భూ రికార్డుల పక్షాళన పేరిట రెవెన్యూ యంత్రాంగం చేస్తున్న కృషి ఫలించడంలేదు. దీనికంతటికి ప్రధాన కారణం సిబ్బంది కొరతనే. మండల స్థాయిలో వచ్చే భూ సమస్యలను పరిష్కారించడానికి తహాశీల్దార్ కార్యాలయాల్లో సిబ్బంది లేకపోవడంతో రోజు రోజుకూ సమస్యలు పరిష్కారానికి నోచుకోకపోతుండడంతో రైతులు నిత్యం కార్యాలయాల చుట్టూ చెప్పలరిగేలా తిరగక తప్పడం లేదు.

గత ఐదేళ్లుగా చేతి రాతల పహాణిల నమోదు వివరాలు లేకపోవడం, ఈ మధ్య కాలంలో మార్పులు జరిగిన భూముల వివరాలు అన్‌లైన్ పహాణిలో లభించక పోతుండడంతో ఎవ్వరి నుంచి భూములు ఎలా మారిందో తెలియని అయోమయ పరిస్థితులు నెలకొన్నాయి. విధానపరమైన నిర్ణయాలు క్షేత్రస్థాయిలో పూర్తిగా ప్రక్షాళన జరగాల్సిందే.. అలా జరగకుండా ఎన్ని సంస్కరణలు చేపట్టినా ప్రయోజనం శూన్యం. చేతి రాతల పహాణి నమోదుకు రెవెన్యూశాఖ చేతులెత్తేయడంతో జిల్లా వ్యాప్తంగా గత 5 ఏళ్లుగా మీసేవ నుంచి కంప్యూటరీ పహాణిలు రైతులకులబించేవి. ఇటీవల ప్రభుత్వం ధరణి వెబ్‌సైట్‌కు శ్రీకారం చుట్టడంతో అన్‌లైన్‌లో గత 5ఏళ్లుగా దొరికే

2లో...



2లో...

## ఘనంగా నృసింహుని నిత్య కల్యాణం

**మట్టంపల్లి జనవరి 29 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో

## కౌలు రైతులను ఆదుకునే వారేరీ?

**రెండింతల ఖర్చుతో అప్పులపాలు**



**చిట్యాల రూరల్, ప్రభాతవార్త :** సొంత భూములు లేక కౌలుపైనే ఆధారపడి వ్యవసాయం చేసుకుని జీవనం కొనసాగిస్తున్న రైతులను ప్రభుత్వం గుర్తించకపోవడంతో వారికి ఒక్క రాయితీ పథకం కూడా అందడం లేదు. పంటల ద్వారా లాభమైనా వస్తుందా అంటే అదీ ఏమీ ఉండడం లేదు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో నానా అవస్థలు పడుతున్నారు కౌలు రైతులు.

2 లో..

## ఆయిల్‌ఫాం సాగుపై రైతులు దృష్టి సారించండి

**తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్**

**మోత్కూరు, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఆయిల్‌ఫాం సాగుపై దృష్టి సారించి అధిక లాభాలు పొందాలని తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ అన్నారు.



2లో...

## కన్నులవిందుగా కళ్యాణం

(మొదటి పేజీ తరువాయి..)

తెల్లవారుఝామున నయనానందకరంగా వివిధ రకాల పూలు మరియు విద్యుత్ దీపాలతో అలంకరించిన కళ్యాణ మండపంలో భక్త జనుల శివనామస్మరణల మధ్య అర్చకులు అల్లవరపు సుబ్రహ్మణ్య దీక్షితావధాని, డా॥నీలకంఠశివాచార్య మరియు ఆలయ ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మల పర్యవేక్షణలో అద్భుతమైన కళ్యాణ ఘట్టాన్ని భక్తజనులు తిలకించి ఆనందించారు. స్వామి వారి కళ్యాణ ఉత్సవాన్ని చూడడానికి జిల్లా నలుమూలల నుండే కాకుండా రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి భక్తులు తరలివచ్చివేడుకలలో పాల్గొని స్వామి అమ్మవార్లను కొలుచుకున్నారు. కళ్యాణ ఘట్టానికి ముందు స్వామి అమ్మవార్లకు ఎదుర్కోలు శైవాగామన శాస్త్రాల ప్రకారం నిర్వహించారు. పల్లకి ఊరేగింపు సేవతో స్వామి అమ్మవార్లు మండపానికి చేరుకున్నారు, వధూవరుల అలంకారాలలో పార్వతీ పరమేశ్వరులు కనులవిందుగా భక్తులకు దర్శనమిచ్చారు. కళ్యాణ ఉత్సవసమయంలోని ప్రతి ఘట్టాన్ని కూడా అర్చకులు కూలంకశంగా వివరించి రమణీయంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తజనుల హరనామస్మరణతో ఆలయ ప్రాంగణమంతా మార్మోగిపోయింది. ఒక వైపు వేదమంత్రాలతో కళ్యాణ ఘట్టాలను వివరిస్తుండగా మరనో వైపు శివసత్తుల , భక్తుల శినామస్మరణలు భజనలతో గట్టు ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభతో మానసిక ప్రశాంతతను కలిగించేవిధంగా మారింది. వధూవరులుగా దర్శనమిస్తున్న స్వామి అమ్మవార్లను దర్శించడానికి చలికూడా లెక్క చేయకుండా పిల్లా పాప, చిన్నా పెద్ద అందరూ క్యూలాన్లలో బారులు తీరారు. ఆదిదంపతులకు ప్రభుత్వం నుండి పట్టువస్త్రాలు మరియు ముత్యాల తలంబ్రాలను స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య తో కలిసి జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సమర్పించారు. కళ్యాణ ఉత్సవం అనంతరం లక్షలాదిగా తరలి వచ్చిన భక్తులు తలంబ్రాలు , ఒడిబియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. వారు సమర్పించిన ఒడిబియ్యం గట్టు పై రాశులుగా కనిపించాయి. ఉత్సవాన్ని తిలకించేందుకు చలిని కూడా లెక్కచేయకుండా అనేకమంది భక్తులు శనివారం రాత్రి కల్లా గట్టు చేరుకుని మంచును కూడా లెక్కచేయకుండా శివున్ని తలచుకుంటూ కళ్యాణ ఘట్టం కోసం ఎదురుచూశారు. ఉత్సవ పర్యంతం భక్తి పారవశ్యంతో భక్తులు పులకించి తరించారు. ఉత్సవాల నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భద్రతా దృష్ట్యా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేసి కళ్యాణ ఉత్సవాలను శాంతియుంగా నిర్వహించారు. అదే విధంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా అధికార యంత్రాంగం, ఆలయ అధికారులు, సిబ్బంది అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కార్యక్రమాలలో అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ మహేందర్ కుమార్, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.నవీన్, డీఎస్పీ నర్సింహ్మారెడ్డి, ఆర్‌డిఓ జయచంద్రరెడ్డి, డిపిఆర్ఓ శ్రీనివాస్, ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, స్థానిక తహశీల్దార్ మురళిమోహన్ , ఎంపిడిఓ యాదగిరి, గ్రామ సర్పంచ్ మల్గ బాలకృష్ణ, నార్కట్‌పల్లి సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న, సిఐ శివరాంరెడ్డి, ఎస్సై బి.రామకృష్ణ, ఆలయ మాజీ చైర్మన్ , చెర్వుగట్టు ఎంపిటిసి మేకల అరుణారాజిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కొండూరు శంకర్, చిరుమర్తి మనోజ్, ఆలయ సిబ్బంది తిరుపతిరెడ్డి, ఇంద్రసేనా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, శంకర్, వంశీ, పసునూరి శ్రీనివాస్, రాధారావు భిక్షపతి, ప్రభాకర్ రెడ్డి, పసునూరి దయాకర్, వివిధ శాఖల అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, పోలీసు సిబ్బంది, దేవస్థాన సిబ్బంది, డిప్యుటేషన్ పై వచ్చిన సిబ్బంది మరియు అశేష భక్తజనులు పాల్గొన్నారు.

అంచనాలకు మించిన భక్తుల రద్దీ: స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల నేపథ్యంలో లక్షలాదిగా తరలి వచ్చిన భక్తులను చూసి అధికారుల అంచనాలు తారుమారయ్యాయి. అయినప్పటికీ అధికారులు సిబ్బంది వచ్చిన భక్తులకు తగినట్లుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అశేష భక్తజన సందోహం పరమేశ్వరుని బ్రహ్మోత్సవాలకు విచ్చేశారు. వీటితో పాటు ఉత్సవాల ప్రచారం , సామాజిక మాధ్యమాలలో ప్రచారం, వారాంతపు సెలవులతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఏదిఏమైనా పెరుగుతున్న క్షేత్రప్రాశస్త్యానికి తగినట్లుగా ఆలయఅభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించి ప్రభుత్వం క్షేత్ర అభివృద్ధికి సహకారం అందించాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

### వైభవంగా బ్రహ్మోత్సవాలు -కలెక్టర్

అన్ని శైవక్షేత్రాలలో శివరాత్రికి నిర్వహించే కళ్యాణ ఉత్సవానికి భిన్నంగా చెర్వుగట్టు క్షేత్రంలో రథసప్తమి రోజు స్వామి వారి కళ్యాణం నిర్వహించడం చెర్వుగట్టు క్షేత్రప్రాశస్త్యంఅని , అంతటి ఘనమైన ఉత్సవాలకు విచ్చేసే భక్తులకు జిల్లా యంత్రాంగం మరియు అన్ని శాఖల అధికారులు సిబ్బంది అన్ని ఏర్పాట్లను విజయవంతంగా పూర్తి చేశారని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం కళ్యాణ ఉత్సవం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇంతటి మహిమాన్వితమైన ఉత్సవాలలో పాల్గొనడం ఎంతో ఆనందదాయకంగా ఉందని, ఉత్సవాల పర్యంతం వచ్చే భక్తులకు అన్ని వసతుల కల్పనకు అధికారులు సిబ్బంది కృషి చేస్తున్నారని, ప్రజలు కూడా తమ సహకారాన్ని అందించాలని, అధికారుల సూచనలను పాటించాలని కోరారు.

### బ్రహ్మోత్సవాలలో నేడు ..

తెల్లవారుఝామున శేషవాహనముపై సేవా కార్యక్రమం, గవ్యాంత మార్జనలు, సూర్య నమస్కారాలు, రుద్రహోమం, సరస్వతీ పూజ, ఆంజనేయస్వామి వారికి లక్ష తమలపాకుల పూజ, దీక్షా హోమము, శ్రీ సూక్త హోమములు, రాత్రి తెల్లవారితే మంగళవారం " శ్రీ స్వామి వారి అగ్నిగుండాలు", పర్వతవాహన సేవ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎస్.నవీన్ కోరారు.

## ఫలించని భూ రికార్డుల ప్రక్షాళన

(మొదటి పేజీ తరువాయి..)

పహాణిలు లభించడంలేదు. కేవలం రైతు పట్టాదారి పాసుపుస్తకంలో నమోదు అయిన భూముల వివరాలు, 1బి రికార్డు వివరాలు మాత్రమే లభిస్తున్నాయి. దీంతో బ్యాంకుల ఎటువంటి రుణాలు పొందాలన్న ప్రస్తుత సంవత్సరం పహాణీతోపాటు గత 5ఏళ్లపహాణి రికార్డులతోపాటు సదరు భూములు ఎవ్వరి నుంచి ఏలా పొందారో కూడిన వివరాలు తేవాల్సిందేనని బ్యాంకర్లు తేల్చిచెప్పుతుండడంతో రైతులు తీవ్ర అయోమయానికి గురవుతున్నారు. గత ఏడేళ్లుగా భూములు ఏలా ఎవ్వరినుంచి మారినాయో తేతిపే వివరాలు ప్రస్తుతం రెవిన్యూ శాఖ అధికారులు చెప్పలేని పరిస్థితి దాపురించింది. దీంతో గ్రామాల్లో భూసమస్యలకు మరింత ఆజ్యం పోసినట్లు అవుతుంది.. గతంలో ప్రభుత్వం జారీ చేసిన భూమి యజమాన్య హక్కు స్థానంలో ఇటీవల నమూన 26 నింబంధన కింద కొత్త పట్టాదారు పాసుపుస్తకం భూమి యాజమాన్య హక్కు పత్రం జారీచేసింది. ఇదిలా ఉంటే గతంలో జారీ చేసిన భూమి యాజమాన్య హక్కు పత్రంలో 11 కాలములు ఉంటే దాన్ని ఇటీవల 6కాలములకు తగ్గించింది. 11 కాలంలో గతంలో ఏదైనఒకరైతు భూమి మార్పిడి జరిగితే దానికి సంబంధించిన పూర్తి వివరాలు ఏ మార్పిడి ప్రకారం జరిగిందో అందులో పొందు పర్చేవారు. ప్రస్తుతం ఆ అవకాశంలేదు.. పైగా ఎవ్వరైనా రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లయితే సదరు రైతు భూమి వివరాలు, రిజిస్ట్రేషన్ డ్యాక్‌మెంట్ నెంబర్‌తో సహ భూమి యాజమాన్య హక్కు పత్రంలో నమోదు చేసే అవకాశం ఉండేది. ప్రస్తుతం అటువంటి అవకాశం లేకుండా పోయింది. రైతు సెంట్ భూమి మారినా గతంలో పొందుపర్చిన భూమి వివరాల పేజీలను పూర్తిగా మార్చి కొత్తగా మరో పేజీలో నమోదు చేయాల్సి వస్తుండడంతో అనతికాలంలో మరో పాసుపుస్తకం పొందక తప్పని పరిస్థితి నెలకొన్నది. ఇదిలా ఉండగా ప్రస్తుతం ఏ రైతు అయిన భూమిని కొనుగోలు చేసినట్లయితే సదరు భూమి మార్పులు జరగాలంటే తొలుత తహశీల్దార్, తర్వాత ఆపరేటర్, సీనియర్‌అసిస్టెంట్, డిప్యూటీ తహశీల్దార్‌లు డిజిటల్ సంతకాలు చేసిన తర్వాత తిరిగి తహశీల్దార్ లాగింగ్ ఫైల్ వెళ్లాల్సి ఉంటుంది. అదే కంప్యూటార్ పహణిలో పేర్లు నమోదులేని రైతు భూమి వివరాలు సరిచేయాలంటే జిల్లా స్థాయిలోని కలెక్టర్, జాయింట్ కలెక్టర్ స్థాయిలోడిజిటల్ సంతకం చేయాల్సి ఉండడంతో తీవ్ర జాప్యం జరుగుతుంది. ఇదిలా ఉంటే ప్రస్తుతం రెవిన్యూ సిబ్బంది వద్ద ఉన్న కంప్యూటరీ పహణిలో జరిగిన పొరపాట్లను సరిచేసుకోవాడానికి సవరణల అవకాశాలను తహశీల్దార్లకే భాద్యతలు కల్పిస్తే సత్వరమే రైతులకు న్యాయం జరగనుంది. ధరణీ వెబ్ సైట్ వచ్చిన తర్వాత ఏ సర్వేనెంబర్‌లోనైన రికార్డు ప్రకారం ఉండాల్సిన భూమి కంటే పొరపాటునా ఇప్పటికే కంప్యూటరీ పహణీలో (అర్‌ఎస్‌అర్)గుంట భూమి ఎక్కువ ఉన్న కొత్తగా నమోదు కావాల్సిన భూముల వివరాలు నమోదు కావడంలేదు.. (అర్‌ఎస్‌అర్) కంటే ఎక్కువ ఉన్న భూమిని సదరు సర్వే నుంచి తొలగించాల్సిందే. ఈ ప్రక్రియ పూర్తి కావాలంటే జిల్లా స్థాయిలోని కలెక్టర్, జాయింట్ కలెక్టర్ స్థాయిల్లోని లాగింగ్‌లో సవరణలు జరగాలి. ఇదే పెద్ద తతంగం కాకుండా ఈ చేర్పులు, మార్పులు సైతం స్థానిక తహశీల్దార్ల స్థాయిలోనే పరిష్కారం అయ్యేలా మార్గదర్శకాలు చేయాల్సి ఉంది. కాగా గతంలో మాదిరిగా చేతి రాత పహణి వివరాలను తయారు చేసిన తరహాలో ప్రతి సంవత్సరం ఒక కటాఫ్ తేదిని పరిగణలోకి తీసుకోని ధరణి పహణి వివరాలను ప్రింట్ తీసి విధిగా భద్ర పర్చుతే రైతులకు కొంత ప్రయోజనం కలుగుతుంది. అలాగే గతంలో మాదిరిగా భూములు ఏలా మార్పులు జరిగినాయో వివరాలు సైతం ధరణి సైట్‌లో లభించేలా సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేయాల్సి ఉంది. అలాగే గతంలో ఏలా అయితే మీ సేవాకేంద్రాల ద్వారా కంప్యూటరీ పహణీలో లభ్యమయ్యేవో అదే తరహాలో ధరణి వెబ్‌సైట్‌ద్వారా అందేలా విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. అలాగే ప్రభుత్వం భూములను రీ సర్వే చేపట్టి ప్రస్తుతం ఉన్న సర్వే నెంబర్ల జోలికి వెళ్లకుండా పోజిషన్‌లో ఉన్న రైతువారి భూమి వివరాలను సర్వేయర్లతో కొలతలు చేయించి కొత్త సర్వే నెంబర్ల నమోదుకు చట్టబద్దత కల్పిస్తే భవిషత్తులో గ్రామాల్లో ఎటువంటి భూ తగదాలు తలెత్తవ్. ప్రభుత్వం అటువైపు అడుగులు వేయకుండా ఎన్ని భూ ప్రక్షాళనలు చేపట్టిన ప్రయోజనం ఉండదదని పలువురు మేధావులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ధరణి పోర్టల్ ద్వారా రైతులు భూ సమస్యల పరిష్కారం నిమిత్తం వేలాది రుపాయలు చెల్లించి తమ సమస్యలను పరిష్కారించాలని గ్రీవెన్స్ రూపంలో ఆర్జీలు పెట్టుకుంటున్న రైతుల సమస్యలు మాత్రం తీరడంలేదు. దీనికంతటికి ప్రధాన కారణం ప్రస్తుతం రెవిన్యూ అధికారుల వద్ద గల 2013-14 సంవత్సరంలో గల పహణిలో రికార్డులో సదరు భూముల వివరాలు ఉండకపోవడమే. రైతుల ఆర్జీలను పరిష్కారం చేయాల్సిన సిబ్బంది తహశీల్దార్ కార్యాలయంలో లేకపోవడంతో ఆర్జీలు కుప్పలు, తెప్పలుగా పేరుకపోతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో సిబ్బందిని పూర్తిగా నియమించి ఎడిట్ ఆప్షన్‌ను తహశీల్దార్లకు ఇచ్చి తప్పులు జరిగితే అందుకువారినే భాద్యులను చేస్తే సమస్యలకు కొంత పరిష్కారంలభిస్తుంది.

## కౌలు రైతులను ఆదుకునే వారేరీ?

(మొదటి పేజీ తరువాయి..)

పట్టాదారు రైతులతో పాటు కౌలు రైతులకు కూడా ప్రభుత్వపరంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని 2006లో అప్పటి ప్రభుత్వం కార్యాచరణ ప్రకటించినా నేటికీ అది కార్యరూపం దాల్చలేదు. దీంతో మండలంలోని అనేక మంది కౌలు రైతులు ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారులు, ఇతరత్రా రంగాలకు చెందిన వారు వ్యవసాయం చేసే అవకాశం లేక తమ భూములను కౌలుకు ఇస్తున్నారు.

### పట్టాదారులకే రైతుబంధు సాయం...

ప్రభుత ్వం వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించడానికి వీలుగా రైతుబంధు పథకం అమలువుతుంది. దీని కింద పంట పెట్టుబడి సాయంగా ఎకరాకు రూ. 5 వేల చొప్పున రెండు విడతల పెట్టుబడి సాయంచ పట్టాదారులకే అందిస్తున్నారు. దీంతో కౌలు రైతులు గత్యంతరం లేక సాగు చేస్తున్నారు. ప్రభుత్వం నుండి ఆర్థికంగా ఒక్క రూపాయి అందడం లేదని వాపోతున్నారు.

### పంట సాగు చేస్తున్న వారికే సాయం దక్కాలి: నమ్ముల విజయ్‌కుమార్‌గౌడ్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు, గుండ్రాంపల్లి

వాస్తవంగా సాగు చేస్తున్న వారికే ప్రభుత్వపరంగా అందే ఎలాంటి సాయమైనా దక్కేలా చూడాలి. ఇందుకు గ్రామస్థాయిలో అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సాగు చేస్తున్న వారి వివరాలను నమోదు చేసేలా పటిష్టమైన ప్రత్యేక యంత్రాంగాన్ని రూపొందించాలి.

### నిబంధనల ప్రకారమే వ్యవహరిస్తున్నాం: పగిడిమర్రి గిరిబాబు, మండల వ్యవసాయాధికారి

కౌలు రైతుల విషయంలో సర్కారు నిబంధనల మేరకు ముందుకు వెళ్తున్నాం. భూమి పట్టా ఆధారంగా పెట్టుబడి రాయితీ అందజేస్తాం. ప్రతి సీజన్‌లో ఏ రైతు ఎంత విస్తీర్ణంలో పంట వేస్తున్నాడని క్షేత్ర స్థాయి సర్వేలో భూ యజమానుల వివరాలను మాత్రమే నమోదు చేస్తుండడంతో వారి ఖాతాల్లోనే డబ్బులు వేస్తున్నారు.

## ఆయిల్‌ఫాం సాగుపై రైతులు దృష్టి సారించండి

ఆదివారం మోత్కూరు మండలం అనాధిపురం గ్రామంలో స్థానిక జడ్పీటీసీ గోరిపల్లి శారద, సంతోష్‌రెడ్డి వ్యవసాయక్షేత్రంలో ఆయిల్‌ఫాం తోటను కంచర్ల రామకృష్ణారెడ్డి, స్థానిక తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. రాష్ట్రంలో తక్కువ నీటితో ఆయిల్‌ఫాం సాగును రైతులు కొనసాగించవచ్చునని, ఆయిల్‌ఫాం సాగుతో అధిక లాభాలను రైతులు పొందవచ్చునని ఆయన తెలిపారు. ఆయిల్‌ఫాం సాగుపై రైతులు దృష్టిసారించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మదర్‌డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనరసింహారెడ్డి, మండల రైతు బంధు సమితి కో.ఆర్డినేటర్ కొండా సోమల్లు, స్థానిక సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

(మొదటి పేజీ తరువాయి..)

ఆదివారం ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అను వంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు, కార్యనిర్వ హణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనా భాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మి నర్సింహామూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మునుగోడులో కాంగ్రెస్ బలోపేతానికి చలమల సుడిగాలి పర్యటన

*మర్రిగూడ, జనవరి 29 ప్రభాతవార్త*

మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి టిపిసిసి ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి ప్రత్యేక కృషి చేస్తున్నాడని, అందు కోసం నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాల్లో సమస్యలు పరిష్కరించేందుకు సుడిగాలి పర్యటన చేస్తూ కార్యకర్తలను ఆదుకుంటున్నారని పలువురు పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం మండల పరిధిలోని వట్టిపల్లి గ్రామంలోని శ్రీ భవాని రామలింగేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు దేశ వ్యాప్తంగా ప్రజల నుండి విశేష స్పందన లభించిందని, రానున్న ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అనంతరం కొట్టాల గ్రామం సీనియర్ కాంగ్రెస్ నాయకులు, సర్పంచ్ భర్త గంట నర్సింహ మృతి పట్ల భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను



పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మెండు నర్సింహారెడ్డి, కుక్కడపు ముత్యాలుగౌడ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు సిరపంగు శ్రీనివాస్, రాష్ట్ర బిసి కోఆర్డినేటర్ ముద్దం నర్సింహగౌడ్, శ్రీనివాస్‌నాయక్, జంగయ్య, ఇబ్రహీం, వెంకటేష్, యాదయ్య, శ్రీనివాస్‌గౌడ్, విష్ణు, వెంకటేష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేలమర్రిలో మైక్రో ఫైలేరియా క్రిముల గుర్తింపు స్పెషల్ డ్రైవ్

*మునగాల, జనవరి 29 ప్రభాతవార్త*

మండలంలోని రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నేలమర్రి గ్రామంలో శనివారం రాత్రి డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ నిరంజన్ పర్యవేక్షణలో ముందస్తుగా బోదకాలు వ్యాధి నిర్ధారణ కొరకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్య సిబ్బంది ఐదు బృందాలుగా ఏర్పడి 50 మంది వైద్య సిబ్బందితో 500 మంది ప్రజల నుండి నమూనాలు సేకరించి జిల్లా ఫైలేరియా లేబోరేటరీకి పంపించినట్లు వైద్యాధికారి యెల్లా శ్రీశైలం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాధి మురికి నీళ్లలో పెరిగే ఆడ క్యూలెక్స్ దోమ కుట్టడం ద్వారా బోదకాలు వ్యాధి సంక్రమిస్తుందని, ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. దోమ తెరలు వాడాలని, మరుగుదొడ్ల గాలి గొట్టాలకు జాలీలు అమర్చు కోవాలన్నారు. ప్రతి సంవత్సరం వైద్య సిబ్బంది



ఇస్తున్న డీఈసీ మాత్రలు భాధ్యతగా ప్రతి ఒక్కరు మింగాలని, బోదకాలు ఉన్న పాత వారికి ప్రతి ఆరు నెలలకొకసారి 12 రోజులు, కొత్త కేసులకు ప్రతి మూడు నెలలకు ఒకసారి 12 రోజుల చొప్పున మాత్రలు మింగించాలన్నారు. ఈ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ప్రజలంతా వైద్య సిబ్బందికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జలగం సోమయ్య, జిల్లా ఉప మలేరియా అధికారి షాబుద్దీన్, సబ్ యూనిట్ ఆఫీసర్ అంజయ్య, సూపర్‌వైజర్ శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్లు స్వాతి, కవిత, హెల్త్ అసిస్టెంట్లు లింగం రామకృష్ణ, మధుకర్, లింగయ్య, సురేష్, ఎఎన్ఎంలు శాంతమ్మ, లలిత, పద్మ, నర్సమ్మ, నాగమణి, సుచరిత, మమత, పావని, ఆశా వర్కర్లు, గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

*చిట్యాల రూరల్, జనవరి 29 ప్రభాతవార్త*

25 ఏళ్ల కిందట ఒకే తరగతిలో కలిసి మెలిసి చదువుకున్న విద్యార్థులకు నాటి జ్ఞాపకాలు గుర్తుకొచ్చాయి. మళ్లీ కలుసుకుని బాల్యం నాటి మధుర క్షణాలను పంచుకోవాలనుకున్నారు. మండలంలోని ఉరుమడ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997-98లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం నార్కెట్‌పల్లిలో వివేరా హోటల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. కష్ట సుఖాల్లో భాగ స్వాములయ్యారు. నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తమకు పాఠాలు చెప్పి ఉన్నతులుగా తీర్చిదిద్దిన నాటి ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనర్సింహారావు, గురువులు కుకుడాల గోవర్ధన్, కంచనపల్లి నారాయణ, లింగాచారిలను విద్యార్థులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి జ్ఞాపికలను బహుకరించారు.



దూర ప్రాంతాలలో ఉన, ఉన్నత స్థానాలకు ఎదిగిన వారంతా ఒకే వేదికపై కలుసుకుని ప్రస్తుత హోదాను తెలుపుతూ గురువులతో ముచ్చటించారు. పూర్వ విద్యార్థులు ఒకరికొకరు ఆప్యాయంగా పలుకరించుకుని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. స్వీయ చిత్రాలు తీసుకుని ఆటపాటలతో రోజంతా సందడిగా గడిపారు. పూర్వ విద్యార్థి మేడబోయిన మల్లేష్ స్వాగతోపన్యాసం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గత 25 ఏళ్ల క్రితం విడిపోయి సమ్మేళనంలో కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పూర్వ ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనర్సింహారావు మాట్లాడుతూ పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించి ఉన్నత చదువులు చదివి డాక్టర్, ఇంజనీర్, ఉపాధ్యాయులు, నాయకులుగా ఉన్నత స్థాయిలో స్థిరపడి గ్రామానికి మంచి పేరు తీసుకు రావడం పట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మేడబోయిన మల్లేష్, పల్లపు బుద్దుడు, కుంభం ప్రభాకర్, సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ నర్సింహ, ఉయ్యాల చంద్రశేఖర్, ట్రాన్స్‌కో అసిస్టెంట్ ఇంజనీర్ ఐతరాజు లక్ష్మణ్, పోలగోని నరేష్, గోపగోని మహేశ్వరి, ఉయ్యాల సంధ్యారాణి, సంపూర్ణ, వసంత, అనిత, మంగమ్మ, జక్కలి అయిలయ్య, సుంకరి వెంకన్న, ఉయ్యాల సైదులు, రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

*కోదాడ రూరల్, జనవరి 29 ప్రభాతవార్త*

తపాలా శాఖ ద్వారా ఖాతాదారులకు అందించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోదాడ పోస్టుమాస్టర్ ఎంఎస్ఎన్ రెడ్డి, ఎంఏ మతీన్‌లు పేర్కొన్నారు. ఆదివారం సూపరింటెండెంట్ డివిజన్ పిలుపు మేరకు పెరిగిన వడ్డీ రేట్లపై ప్రజలకు విస్తృత ప్రచారంలో భాగంగా కోదాడ తపాలా శాఖ కార్యాలయం నుండి ఖాతాదారులకు అవగాహన కల్పిస్తూ తపాలా శాఖ సిబ్బందితో కలిసి పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జనవరి నుండి వడ్డీ రేట్లు భారీగా పెంచినందున పోస్టల్ ద్వారా సేవింగ్స్, సుకన్య సమృద్ధి యోజన, తపాలా జీవిత భీమా, గ్రామీణ తపాలా జీవిత బీమా వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని, ప్రతి ఒక్కరూ తపాలా శాఖ నందు ఖాతాలు తెరచి కల్పించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదే విధంగా పెరిగిన వడ్డీ రేట్లతో ఖాతాదారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ పోస్టల్ సిబ్బంది, కార్యాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.




# చల్లటి గాలి ... చక్కని నీడ

*చిట్యాల రూరల్, జనవరి 29 ప్రభాతవార్త*



పర్యావరణ పరిరక్షణ, 33 శాతం అడవుల విస్తీర్ణమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమం రెండవ విడతను చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లిలోని గ్రామ శివారులో 2016, జూలై 8న సీఎం కెసిఆర్ వేప మొక్క నాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయ రహదారికి ఇరువైపులా మూడు వరుసలలో మొక్కలు నాటారు. ఎండా వానా తేడా లేకుండా వాటిని జాగ్రత్తగా సంరక్షించడంతో ప్రస్తుతం అవి ఏపుగా పెరిగి బాటసారులకు చల్లటి గాలిని, చక్కటి నీడను అందిస్తున్నాయి. దీంతో ఆ ప్రాంతం చిట్టడవిని తలపిస్తోంది.

# ఉచిత వైద్య శిబిరం

*అనంతగిరి, జనవరి 29 ప్రభాతవార్త*



మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామంలో గ్రామ సర్పంచ్ బుర్రా రజిత ఆధ్వర్యంలో శ్రీ అంబికా హెల్త్ కేర్ ఆర్గనైజేషన్ వారు మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు వైద్యే శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు. హెల్త్ కా ్యంపును ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ సర్పంచ్ రజిత మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు ఆరోగ్య సమస్యల కోసం పట్టణ ప్రాంతాలకు వెళ్లకుండా గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ శిబిరంలో సుమారు 300 మందికి పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గుండ్లపల్లి వెంకన్న, అంబిక హెల్త్ కేర్ ఆర్గనైజేషన్ చైర్మన్ రెడ్డం నాగ నర్సిరెడ్డి, ఇటికల వెంకటేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సాయుధ రైతాంగ పోరాట యోధురాలు మృతి

*నడిగూడెం,జనవరి 29 ప్రభాతవార్త*



మండలంలోని తెల్లబెల్లి గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు రౌతు చిలకమ్మ(90) ఆదివారం మృతి చెందారు. సాయుధ రైతాంగ పోరాటంలో ఆమె చురుకైన పాత్ర పోషించారు. రైతుల సమస్యలపై రాజీలేని పోరు సాగించారు. మునగాల పరగణాలో సా ్వతంత్ర్యానికి ముందు జమీందార్‌కు వ్యతిరేకంగా ఒక వైపు రైతులు, మరో వైపు సీపీఎం నాయకులు పోరాటాలు నిర్వహించగా రైతుల పక్షాన నిలబడి ఆమె పోరు సాగించి రైతుల సమస్యలు పరిష్కరించారు. ఆమె మృతి పట్ల పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు సంతాపం ప్రకటించారు. మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆమె మృతి తీరని లోటన్నారు. ఉద్యమంలో ఆమె నిర్వహించిన పాత్రను గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర బిజెపి నాయకులు కనగాల వెంకట్రామయ్య, వాణిజ్య సెల్ కన్వీనర్ వంగవీటి శ్రీనివాసరావు, సర్పంచ్ దేవబత్తిని వెంకటనర్సయ్య, మాజీ ఎంపిటిసి నలమాద నారాయణరావు, రైతు సంఘం నాయకులు ఏనుగుల వీరాంజనేయులు తదితరులు ఆమె మృతి పట్ల సంతాపం తెలిపారు.

# అతుకుల బొంతలు.. గతుకుల రోడ్లు

## మరమ్మతులను గాలికొదిలేసిన అధికారులు గాలిలో కలుస్తున్న ప్రాణాలు

*గుండాల,జనవరి 29 (ప్రభాతవార్త):*

మొకాళ్లలోతు గుంతలు.. రోడ్డుకిరువైపులా అత్యంతభయంకరంగా ఎత్తుపల్లాలు ఏర్పడటంతో గుండాల మండలంలోని ప్రధాన బిటిరోడ్లన్నీ అధ్వానంగా తయారయ్యాయి. ఏ రోడ్డును చూసినా వామ్మో అంటూ అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని బిక్కు బిక్కుమంటు ప్రయాణికులు కాలం వెళ్లదీస్తున్నారు. ఇంతటి గతుకులగండంగా మారిన బిటిరోడ్లపై ప్రయాణం చేయాలంటే నిత్యం యమగండాన్ని దాటినట్లే. ప్రభుత్వం ఒకవైపు దెబ్బతిన్న బిటిరోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరిచేయిస్తున్నట్లు పేర్కొంటున్నా అధికారుల నిర్లక్ష్యంపై స్థానిక ప్రజానీకం దుమ్మెత్తిపోస్తున్నారు. సీతరాంపురం క్రాస్‌రోడ్డు నుంచి వెల్మజాలవరకు, సూర్యపేట క్రాస్ నుంచి వయా మరిపడగ మీదిగా సీతరాంపురం వరకు,





గుండాల నుంచి గంగపురం మీదిగా జనగామ క్రాస్ రోడ్డు వరకు, జామచెట్ల బావి క్రాస్ రోడ్డు నుంచి తుర్కలశాపురం, వస్తాకోండూర్ నుంచి వయా బండకొత్తపల్లి మీదిగా దేవరుప్పల వరకు, జామ చెట్ల బావి క్రాస్ రోడ్డు నుంచి అంబాల వరకు వెళ్లే బీటి రోడ్డు కంకర తేలి లోతైన గుంతలు ఏర్పడి నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్న ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడంలో అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారని స్థానిక ప్రజాప్రతినిధులు ఆరోపిస్తున్నారు. తుర్కలశాపురం నుంచి మోత్కూరువెళ్లే బీటి రోడ్డు కంకర తేలి పరమ చెత్తగా మారడంతో ఈ రోడ్డు నుంచి ప్రయాణం చేయాల్సిన ప్రయాణికులు వయా గుండాల మీదిగా వెళ్లాల్సిన దుస్థితి దాపురించిన కనికరం చూపే నాథుడే కరవయ్యారు. అతుకుల బొంత..గతుకుల రోడ్లుగా మారిన రోడ్ల దుస్థితిని మార్చేందుకు నిధులు మంజూరి అవుతున్న మరమ్మత్తు పనులు చేపట్టడంలేదని సంబంధిత అధికారులపై స్థానికులు దుమ్మెత్తి పోస్తున్నారు. గ్రామాల్లో బీటిరోడ్లన్నీ మరీ అధ్వానంగా తయారవ్వడమే కాకుండా మొకాళ్లలోతు గుంతలు ఏర్పడటంతో ఎప్పుడు ఏఉపద్రవం ముంచుకొస్తుందోనని ప్రజలు అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని ప్రయాణం చేయాల్సిన దుస్థితి నెలకొన్నది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిత్యం ప్రాణ గండగా మారిన రోడ్లను ఏలా అభివృద్ధి చేసి ప్రజల ఇక్కట్లను ఏ మేరక తొలగిస్తారో వేచిచూడాల్సిందే.

## గౌడ బంధును ఏర్పాటు చేయాలి



*నూతనకల్, జనవరి 29, (ప్రభాతవార్త):*

రాష్ట్ర ప్రభుత్వం గౌడ కులస్తుల సమగ్ర అభివృద్ధి కోసం గౌడ బందును వెంటనే ఏర్పాటు చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు చిత్తలూరు నారాయణగౌడ్, ఉపాధ్యక్షులు బిక్కి బుచ్చయ్యగౌడ్‌లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని సాయిరాం ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన గౌడ ఆత్మీయ సమ్మేళన సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వానికి, ఎక్సైజ్ శాఖ ద్వారా గౌడ కులస్తుల తరతరాల నుండి శిస్తురూపంలో ఆదాయం కల్పిస్తున్న గౌడ కులస్తులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. అధిక జనాభా కలిగిన గౌడ కులస్తులకు ప్రభుత్వ బడ్జెట్లో ప్రత్యేకమైన బడ్జట్ను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తులో మరణించిన వారికుటుంబ సభ్యులకు పది లక్షల ఎక్సేషియాను 15 రోజులలోపు అందించాలని, పింఛన్లు 5000 రూపాయలకు పెంచాలని, ప్రతి మండల కేంద్రంలో నీర ప్రాజెక్టు ఏర్పాటు చేసి గౌడ నిరుద్యో యువతకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామంలో గౌడ కుల సంఘ భవనమును నిర్మాణం ఏర్పాటు చేయాలని అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గుండగాని రాములుగౌడ్, తొట్ల ప్రభాకర్‌గౌడ్, చౌగాని శ్రీనివాస్‌గౌడ్, తండు సత్యనారాయణ, ఉప్పలయ్య, బిక్షం, కప్పల రాంమ్మూర్తిగౌడ్, జలగం మల్లేష్‌గౌడ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## టగ్ ఆఫ్ వార్ జిల్లా అధ్యక్షులుగా కుంచాల



*తుంగతుర్తి, జనవరి 29, (ప్రభాతవార్త):*

టగ్ ఆఫ్ వార్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా మండల పరిధిలోని అన్నారం గ్రామానికి చెందిన కుంచాల శ్రీనివాస్‌రెడ్డి ఎంపికయ్యారు. ఈ మేరకు నల్గొండ పట్టణంలోని ఎస్‌వికార్ గార్డెన్స్‌లో సూర్యాపేట జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శిగా కలంచర్ల లింగయ్యయాదవ్ ఉపాధ్యక్షులుగా సతీష్ సౌనయ్య కమిటీ మెంబర్స్‌గా నవీన్ సతీష్ లింగయ్యలు ఎన్నికయ్యారు. ఎన్నికల పర్యవేక్షణ అధికారులుగా అయూబ్‌ఖాన్, బ్రాహ్మానందం జానకిరాం, సూర్యాపేట డీఎస్‌డీఓ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## మున్నూరుకాపు సంఘం పట్టణ అధ్యక్షుడిగా ఎల్లబోయిన

*తుంగతుర్తి, జనవరి 29, (ప్రభాతవార్త):*

తుంగతుర్తి మున్నూరుకాపు సంఘం పట్టణ కమిటీ అధ్యక్షుడిగా ఎల్లబోయిన బిక్షం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎల్లబోయిన బిక్షం, గౌరవాధ్యక్షులుగా కాసం మల్లయ్య, కోల వెంకటరామ నర్సయ్య, షేరి సూర్యప్రకాష్, ఎల్లబోయిన అజయ్, రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులుగా గుజ్జ వేణు, పెదబోయిన అజయ్, పప్పుల వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా ఎర్ర నాగయ్య, కోశాధికారిగా గుజ్జ బాస్కర్, కార్యదర్శులుగా నెల్లురు ప్రకాశం, చెవ్వ వెంకటేశ్వర్లు, ఆకుల్ రమేష్, కోల నరేందర్‌తో పాటు మరో 15 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు బిక్షం మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేయడంతో పాటు సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. త్వరలో తుంగతుర్తిలో సంఘం భవనాన్ని ఏర్పాటు చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. తనని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## విహారయాత్రకు వెళ్లిన పంచాయితీ పాలకవర్గ సిబ్బంది

*తిరుమలగిరి జనవరి 29 (ప్రభాతవార్త)*

తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామపంచాయితీ పాలకవర్గం, సిబ్బంది సర్పంచ్ నెమరుగొముల శాతవాహనరావు ఆధ్వర్యంలో ఆదివారం ములుగు జిల్లా రామప్ప దేవాలయం, లక్నవరం చెరువులను సందర్శించడానికి విహార యాత్రకు వెళ్లారు. గ్రామపంచాయితీ పాలకవర్గం పదవీకాలం సమీపిస్తుండటంతో విహార యాత్రకు బయలుదేరి వెళ్లారు. నర ్ంచ్ శాతవాహనరావు, పాలకవర్గం, సిబ్బంది, పిల్లలు, కుటుంబసమేతంగా బస్సులో తీసుకెళ్లారు.

## పుర వీధుల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత

*మేళ్ళచెరువు జనవరి 29 (ప్రభాతవార్త)*

స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయంలో ఆదివారం జరిగిన పాలకవర్గ సమావేశంలో సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి మాట్లాడుతూ మహాశివరా త్రి తిరునాళ్ల జాతర కార్యక్రమాలు దగ్గరకొస్తుండున పురవీధుల పరిశుభ్రతకు, వీ ధిలైట్ల మరమ్మతులకు, మురికి కాలువల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. మహాశివరాత్రి ఉత్సవాలు ఉన్నందున గ్రామ ప్రజలంతా పరిశుభ్రత కార్య క్రమాలకు సహకరించాలని, గ్రామ పంచాయితీ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధతో బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు. మహాశివరాత్రి జాతర ఏరా ్ట్ల గురించి, అభివృద్ధి కా ర్యక్రమాల గురించి సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో కార్యదర్శి ఇర్ల నారాయణరెడ్డి, అన్నివార్డుల సభ్యు లు పాల్గొన్నారు.



## ఆలయాలకు వెండిగిన్నెల బహుకరణ

*నేరేడుచర్లటౌన్ జనవరి 29 (ప్రభాతవార్త)*

నేరేడుచర్లలోని అన్నపూర్ణ విశ్వేశ్వరాలయం, శ్రీవిజయదుర్గ ఆలయం, శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయాలకు ప్రముఖ వ్యాపారవేత్త పోతుగంటి నాగేశ్వరరావు సుమారు రూ.12వేల విలువగల వెండి గిన్నెలను ఆదివారం విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్లు రాచకొండ రామకోటేశ్వరరావు, కొణతం ఆదిరెడ్డి,ఆలయపూజారులు ఉగ్రండి ప్రసాద్‌శర్మ, మెలుగు శ్రీనివాసాచార్యులు, ఇరువంటి శ్రీనివాసశాస్త్రి, పోతుగంటి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన విద్యను అందించాలి: ఎమ్మెల్యే

*హాలియా, (ప్రభాతవార్త జనవరి 29:*

గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు పాఠశాల యజమాన్యాలు కృషి చేయాలని ఎమ్మెల్యే నోముల భగత్ సూచించారు. శనివారం రాత్రి హాలియా పట్టణంలో టైం స్కూల్ 5వ వార్షికోత్సవంలో పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి మాట్లాడుతూ పాఠశాల యజమాన్యాలు గ్రామీణ ప్రాంత తల్లిదండ్రులను దృష్టిలో ఉంచుకొని కొంత సేవా దృక్పదంతో కూడా వ్యవహరిస్తూ మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఈసందర్భంగా పాఠశాల విద్యార్థులచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు వలువురిని విశేషంగా అకట్టుకున్నాయి. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, ఎమ్‌ఈవో బాలునాయక్, డాక్టర్ రవీందర్‌రెడ్డి, మందా నరేందర్‌రెడ్డి, నర్సిరెడ్డి, కోటిరెడ్డి, కౌన్సిలర్లు ప్రసాద్‌నాయక్, రాజారమేష్, షేక్ అన్వరుద్దీన్, సురభి

## 31వ తేదీన మహీంద్రా జీపు వాహానం వేలం పాట

*హాలియా, (ప్రభాతవార్త, జనవరి 29:*

హాలియా ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ ఎక్సైజ్ కేసులో పట్టుబడిన ఒక మహీంద్రా జీపు వాహనాన్ని ఈనెల 31వ తేదీన వేలం పాట నిర్వహిస్తున్నట్లు స్టేషన్ ఇన్‌చార్జ్ సీఐ వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్‌స్టేషన్‌లో ఒకటి మహీంద్రా జీపు చిన్న తరహా సరుకు రవాణా వాహనం ఉన్నదని ఇది ప్రస్తుత మోడల్‌కు చెందిన వాహనం అని పేర్కొన్నారు. వేలం పాటలో పాల్గొనాలనుకునే వారు ముందుగా టోకెన్ అమౌంట్ 5వేల రూపాయలను కట్టాలని తెలిపారు. వాహనం కొనుగోలు చేయని వారి టోకెన్ అమౌంట్‌ను తిరిగి చెల్లించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల వారు ఈనెల 31వ తేదీ ఉదయం 11 గంటల వరకు హాలియా ఎక్సైజ్ స్టేషన్‌లో జరిగే వేలం పాటలో పాల్గొనాలన్నారు.

## అభివృద్ధికి అకర్షితులై పార్టీలోకి వలసలుః ఎమ్మెల్యే భగత్



*హాలియా, (ప్రభాతవార్త జనవరి 29:*

బీఆర్‌ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు అకర్షితులై పార్టీలోకి చేరుతున్నారని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. ఆదివారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తిరుమలగిరి(సాగర్) మండలం చింతపాలెం గ్రామానికి చెందిన సుమారు 15 కుటుంబాలు బీఆర్‌ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే భగత్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రం అనేక సంక్షేమ పథకాలతో అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. పార్టీలో చేరిన వారిలో వరదపాక రాజోలు, వరదపాక కాశయ్య, గాలిమట్ట నాగేష్, వరదపాక నాగేష్, వరదపాక రామయ్య, పగడిమర్రి లాలయ్య, గాలిమట్టి సైదయ్య, పగడిమర్రి సీత, కొండేటి సైదమ్మ, వరదపాక అంజయ్య, వరదపాక చెన్నయ్య, వరదపాక సామేలు, పగిడిమర్రి లచ్చయ్య, వరదపాక రాజశేఖర్ తదితరులు పార్టీలో చేరారు. కార్యక్రమంలో పిడిగం నాగయ్య, బిక్షనాయక్, హరికృష్ణ, పెద్దిరాజు, చింతలపాలెం సర్పంచ్ వస్రపురి రామలింగయ్య, ఎంపీటీసీలు భార్గవిశ్రీనివాస్‌రెడ్డి, పెద్దమా కాశయ్య, తిరుమల్, రమేష్‌నాయక్, గుండాల కృష్ణ, వీరబోయిన మల్లీఖార్జున్, రామరాజు, బైసు వెంకటేశ్వర్లు, శివ, కృష్ణ, గోవిందు, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## 29 ఏళ్ల కలయిక అవధులు లేని ఆనందం
## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**మోతె, జనవరి 29, ప్రభాతవార్త:**
1993/94 విద్యా సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం మండలంలోని మామిల్లగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఆనాటి మధుర స్మృతులను అందరు గుర్తు చేసుకుని ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా తమ గురువులను శాలువాలతో సత్కరించి మెమొంటోను అందజేశారు. ఉన్నత పదవుల్లో, ఉద్యోగాల్లో, ఇతర దేశాల్లో సైతం ఉన్న 70 మంది మిత్రులు కలిసి తమ గత స్మృతులను గుర్తు చేసుకుని ఉల్లాసంగా ఉడిపారు. విద్యార్థులందరూ కలిసి పాఠశాలలకు బీరువాను అందజేయునట్లు తెలిపారు. వారి ఉపాధ్యాయులు అమృతారెడ్డి, జనార్దన్, నరసింహారావు, శర్మ, ఎంఎల్ఎన్‌రెడ్డి, గార్లపాటి వెంకట్‌రెడ్డి, అంబటి వెంకటరెడ్డి, వెంకన్న, నారాయణ, పాల్గొనగా పూర్వ విద్యార్థులు ఎస్‌కె సిద్దు, ఎండీ సయ్యద్‌మియా, ఉపేందర్, జె. రమేష్, పి. శ్రీనివాస్‌రెడ్డి, ఎం. ప్రభాకర్‌రెడ్డి, పాపారావు, గోవిందరెడ్డి, శేషిరెడ్డి, ఆర్ వెంకటరెడ్డి, రాంరెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత బ్లడ్ క్యాంప్ ఏర్పాటు హర్షణీయం



**సూర్యాపేట, జనవరి 29, ప్రభాతవార్త:**
పద్మశాలి యువజన విభాగం, లయన్స్ క్లబ్ వారి ఆద్వర్యంలో ఉచిత బ్లడ్ క్యాంప్ ఏర్పాటు చేయడం హర్షణీయమని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎపూరు బస్టాండ్ ఎస్‌బీఐ ఎదురుగా పద్మశాలి యువజన సంఘం, లయన్స్‌క్లబ్ ఆద్వర్యంలో అపోలో డయాగ్నస్టిక్ సెంటర్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత బ్లడ్ చెకప్ క్యాంప్‌కు ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. పద్మశాలి యువజన సంఘం, లయన్స్‌క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఎల్లప్పుడూ తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. అనంతరం పలువురు స్థానిక ప్రజలకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పెండెం చంద్రశేకర్, బీఆర్ఎస్ నాయకులు నేరెల్ల మదుగౌడ్, లయన్స్‌క్లబ్ అద్యక్షులు డాక్టర్ రమేష్‌చంద్ర, జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు ఎల్లే సత్యనారాయణ, అపోలో డయాగ్నస్టిక్ సెంటర్ సూర్యాపేట ఇంచార్జ్ గంజి రామ్‌చరణ్, బీఆర్ఎస్ వార్డు అధ్యక్షులు ఖమంపాటి రేణుబాబు, వాసవి క్లబ్ రాచకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శిగా సోమన్న

**ఆత్మకూర్‌ఎస్, జనవరి 29, ప్రభాతవార్త:**



గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శిగా నసీంపేట గ్రామానికి చెందిన దంతూరి సోమన్న ఎంపికయ్యారు. ఆదివారం నూతనకల్ మండల కేంద్రంలో జరిగిన జిల్లా సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు తెలిపారు. అనంతరం ఆత్మకూర్ విలేకరులతో ఆయన మాట్లాడుతూ గౌడ గీత కార్మికులకు 5000 రూపాయలు ప్రతి గ్రామానికి 5 ఎకరాలు భూమిని ప్రభుత్వ కేటాయించాలన్నారు. చట్టసభల్లో 40 శాతం రిజర్వేషన్ కల్పించి గీత కార్మికుల అభివృద్ధికి ప్రభుత్వం చేయూతనివ్వాలని డిమాండ్ చేశారు. చౌగాని శ్రీనివాస్‌గౌడ్ చిత్తలూరి విజయ్‌కుమార్‌గౌడ్, వెంకటేశ్వర్లుగౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపిక పట్ల మండల అద్యక్షులు జలగం మల్లేష్, ఆ సంఘం నాయకులు బిక్షంగౌడ్, ప్రవీన్‌గౌడ్, లింగయ్యగౌడ్, జానయ్య, వెంకటనర్సు, /శ్రీను, వెంకన్నలు హర్షం వ్యక్తం చేశారు.

## బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి



**అర్వపల్లి, జనవరి 29, ప్రభాతవార్త:**
ఫిబ్రవరి 1 నుండి జరిగే అర్వపల్లి శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహాస్వామి బ్రహ్మోత్సవాలను అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని జడ్పిటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్ కోరారు. ఆదివారం అర్వపల్లిలోని దేవాలయ ప్రాంగణంలో బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ చిర్లంచర్ల విద్యాసాగర్, సర్పంచ్ బైరబోయిన సునీత రామలింగయ్య, ఎంపీటీసీ కనుక పద్మశ్రీనివాస్, ఉపసర్పంచ్ పులిచర్ల ప్రభాకర్, గ్రామశాక అద్యక్షులు కడారి నరేష్, ఆలయ దర్మ కర్తలు కోటమర్తి మల్లయ్య, పులిచెర్ల ప్రభు, జూనియర్ అసిస్టెంట్ పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, వంశపారంపర్య, అర్చకులు రాంబాబు, అయ్యగారు, ఆనంద్, దీక్షితులు, పవన్, బిఆర్ఎస్ నాయకులు దావుల లింగయ్య, బైరవైన పెద్దలు, కృష్ణమూర్తి, నరేష్, శ్రీనివాస్, ఉషయ్య, వెంకన్న, రాజలింగం, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## వేధింపులపై మౌనం వీడాలి



**నూతనకల్, జనవరి 29, ప్రభాతవార్త:**
బాలికలు తాము ఎదుర్కొంటున్న హింసలపై మౌనం వీడి మాట్లాడాలని ఎంవీ ఫౌండేషన్ మండల బాద్యతలు చిప్పలపల్లి రవి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని యడవెల్లి గ్రామంలో ఎంవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కిషోర బాలికల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో లైంగిక నేరాల నుండి బాలల రక్షణ చట్టంపై అవగాహన కల్పించారు. బాలికల పట్ల తదేకంగా చూడడం, ద్వంద్వ అర్థాలు వచ్చి మాటలు మాట్లాడడం, సైగలు చేయడం, వెంబడించడం, బూతు సాహిత్యం చూపించటం, షేర్ చేయడం వంటివి లైంగిక వేధింపుల కిందకి వస్తాయని తెలిపారు. వేదింపులకు గురైతే విషయం తల్లిదండ్రులకు స్నేహితులతో పంచుకోవాలని, తద్వారా పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కిషోర్ బాలికల ప్రతినిధులు, కొరివి అంజలి, బి. శిరీష, సాయి ప్రియ, డి. అనూష, ది. దివ్య, చందన, వైష్ణవి, వర్షిత, భవాని తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి,రావుల పాలనకు చరమగీతం పాడదాం: విశారదస్ మహారాజ్

**పెన్‌పహాడ్, జనవరి 29, ప్రభాతవార్త:**



తెలంగాణలో రెడ్డి, వెలను దొరరావుల పాలనకు చరమగీతం పాడదామని డిఎస్పీ రాష్ట్ర అద్యక్షులు డాక్టర్ విశారదస్ మహారాజ్ అన్నారు. శనివారం రాత్రి సింగారెడ్డిపాలెం, పెన్‌పహాడ్ మండల కేంద్రానికి పదివేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర చేరుకున్న సందర్భంగా డిఎస్‌పీ జెండా, శిలాపలకం ఆవిష్కరించారు. 10 శాతం లేని అగ్రకుల దొరల రాజ్యాన్ని దింపి 90 శాతం ఉన్న బీసీ, ఎస్టీ, ఎస్సీల, రాజ్యాన్ని నిర్మించేందుకే ఈ స్వరాజ్య పాదయాత్ర అని అన్నారు. పేద వర్గాలు వారి ఓట్లను అమ్ముకోవద్దని ఓట్లను అమ్ముకోవడం మహాపాపమని తెలిపారు. మన ఓట్లతో మన ప్రబుత్వాన్ని స్థాపించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో స్వరాజ్య పాదయాత్ర ఇన్చార్జి లక్ష్మణ్, డిఎస్‌పీ జిల్లా కన్వీనర్ కిరణ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కొండమీద శ్రీనివాస్, మహారాజ్ డిఎస్‌పీ మండల అధ్యక్షులు సురపల్లి సైదులు, మహారాజ్, డిబీఎస్‌యు జిల్లా కార్యదర్శి దాసరి శ్రీనివాస్, మాదిగ జర్నలిస్టుల పోరం జిల్లా అద్యక్షులు ఒగ్గు సోమన్న, డిఎస్‌పీ మండల కమిటీ సబ్యులు ఓగ్గు రాజు, ఒగ్గు కిరణ్‌కుమార్, రాంబాబు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే మానసికోల్లాసం



**పెద్దవూర, జనవరి 29 ప్రభాతవార్త:**
క్రీడలతోనే మానసికోల్లాసమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాదం సంపత్‌కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని తుంగతుర్తి గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న యూత్ క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వల్ల స్నేహభావం పెంపోందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జటావత్ రవినాయక్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందారెడ్డి, పెద్దవూర మండల బిఆర్ఎస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీకర్‌నాయక్, స్థానిక సర్పంచ్ మెండె సైదులు, ఉట్లపల్లి సర్పంచ్ నరేష్‌నాయక్, ఉపసర్పంచ్ వెంకట్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు ముత్యాలు, పెద్దవూర మండల బిఆర్ఎస్ నాయకులు బాలయ్య, ఇతర వివిధ గ్రామాల క్రికెటర్లు పాల్గొన్న వారిలో ఉన్నారు.




## అంజయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం

**తిప్పర్తి,29జనవరి,ప్రభాతవార్త:**
తిప్పర్తి మండలం సైదాబాయిగూడెం గ్రామానికి చెందిన ఏషబోయిన అంజయ్య యాదవ్ అకాల మరణం చెందడంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,మాజి జెడ్‌పిటిసి,చంద్రం ఫౌండేషన్ చైర్మన్ డా.తండు సైదులు గౌడ్ ఆదివారం మృతుడు అంజయ్య నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి,10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజుపేట ఎంపిటిసి బత్తిని మట్టయ్యగౌడ్, పల్లె శేఖర్, ఆదిమూల్ల ప్రశాంత్, గుండు సంతోష్,విజయ్ , ఏషబోయిన



పరుశురాములు, ఎండి.సుభాన్, రమేష్, గ్రామ పెద్దలు ఉన్నారు.

## ఉచిత మెగా హెల్త్ క్యాంప్

**కొండమల్లేపల్లి,29జనవరి,ప్రభాతవార్త:**
కొండమల్లేపల్లి జెడ్‌పిటిసి పసునూరు సరస్వతమ్మ,బిఆర్ఎస్ కొండమల్లేపల్లి ప్రధాన కార్యదర్శి యుగందర్‌రెడ్డిల సౌజన్యంతో ఆదివారం స్థానిక మార్కెట్ యార్డ్‌నందు దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, అసోసియేషన్ సభ్యులతో,తనయుడు యుగందర్‌రెడ్డితో కలిసి మెగా హెల్త్ క్యాంపును జెడ్‌పిటిసి సరస్వతమ్మ ప్రారంభించారు. అనంతరం స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌టివి మాట్లాడుతూ కొండమల్లేపల్లిలో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించడం గర్వంగా ఉందని అన్నారు.క్యాంపు నిర్వహణకు సహకరించిన ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.ముందుముందు మరెన్నో కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ క్యాంపులో దాదాపు 200మందికి ఉచిత టెస్టలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఉచిత క్యాంపు నిర్వహణలో పాల్గొన్న డాక్టర్స్ నికిత, స్వప్న,మనోచరణ్, తీర్థారాణిలకు అయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్ల శ్రీధర్‌గౌడ్, కోశాధికారి కృష్ణకిషోర్, లీగల్ అడ్వైజర్ ఉమామహేష్, లింగారెడ్డి, ఎం.శ్రీనివాస్‌యాదవ్, యాదగిరి, వెంకట్‌రెడ్డి, కాశయ్య, ఏ.శ్రీనివాస్ యాదవ్,దాస్రు,తాళ్ల సురేష్, డాన్స్‌మాస్టర్‌లు క్రాంతి,జగన్, రాక్ స్టార్ రమేష్, కరాటే మాస్టర్

# కాంగ్రెస్‌లో బయటపడ్డ వర్గవిభేదాలు

*తిరుమలగిరి జనవరి 29 ప్రభాతవార్త*

తుంగతుర్తి నియోజకవర్గంలోని కాంగ్రెస్‌పార్టీలోని వర్గవిభేదాలు ఆదివారం బయటపడ్డాయి. తిరుమలగిరి మండలంలోని ఒక తోట సమీపంలో అద్దంకి దయాకర్ వర్గీయులు తుంగతుర్తి నియోజకవర్గంలోని ముఖ్య కార్యకర్తల సమావేశం 200మందితో ఏర్పాటు చేశారు. తిరుమలగిరి కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో



దామోదర్‌రెడ్డి వర్గీయులు ఎన్నికలు వస్తున్నాయనే వచ్చే నాయకులు అద్దంకి దయాకర్ వర్గీయులు ఇక్కడ సమావేశం పెట్టకూడదని అడ్డుకున్నారు. 200మంది కార్యకర్తల కోసం ఏర్పాటు చేసిన టెంట్, భోజనాలను అన్నింటిని తొలగించడంతో చేసేదేమీలేక అద్దంకి దయాకర్ వర్గీయులు అన్ని



సర్దుకొని వెనుదిరిగి వెళ్లిపోయారు. నాగారం మండలం ఫణిగిరి శివారులో చెట్ల కింద వండిన భోజనాలను వచ్చిన కార్యకర్తలు తినేసి వెళ్లిపోయారు. అద్దంకి దయాకర్ ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీలో ఇరువర్గాల మధ్య ఉన్న వర్గ విభేదాలు బ యట పడ్డాయి. ఈ సందర్భంగా అద్దంకి దయాకర్ వర్గీయులు విలేకరులతో మాట్లాడుతూ తుంగతుర్తి నియోజక వర్గంలోని కార్యకర్తలతో మాట్లాడుకుందామన్నా దామోదర్‌రెడ్డి వర్గీయులు ఈ ప్రాంతంలోకి ఎవరినీ రానీయకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఇదేకాకుండా గతంలో ఎన్నిసార్లు వచ్చినా ఇదే సమస్య ఎదురవుతుందని నేడు మాత్రం పార్టీలో ఉన్న వర్గవిబేధాలు బయటపడ్డాయని వారు ఆరోపించారు. ఈ సమావేశంలో అద్దంకి దయాకర్ వర్గీయులు ఎండి.నవాబ్, లావుడ్య నరేష్, చిరంజీవి, సతీష్, అఖిల్, బిక్కు, శ్రీను, యాదగిరి, యాకస్వామి,లిం గయ్య, వీరయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**ముందస్తు సమాచారంతో పోలీస్ బందోబస్త్...**

తిరుమలగిరి మండలకేంద్రంలో అద్దంకి దయాకర్ వర్గీయులు సమావేశం ఏర్పాటు చేస్తుండటంతో దామోదర్‌రెడ్డి వర్గీయులు గొడవ



చేస్తారనే ముందస్తు సమాచారంతో పోలీస్‌వారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులను మోహరించారు. కార ్యకర్తలు ఒకరికొకరు ఎలాంటి గొడవలు చేయకపోవడంతో ఎలాంటి సమస్యలకు దారితీయకుండా ముగిసింది.

# కన్నుల పండుగగా శతఘటాభిషేకం

*చౌటుప్పల్, జనవరి 28 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ శివభక్త మార్కండేయ స్వామి ఆలయ 37వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, మహిళలతో శతఘటాభిషేక మహోత్సవ వేడుకలను కన్నుల పండుగా నిర్వహించారు. అనంతరం శ్రీశ్రీశ్రీ భద్రావతీదేవి బావనాఋషి ఉత్సవ విగ్రహాలను పట్టణ పురవీధుల గుండా రథోత్సవం నిర్వహించారు. వందల సంఖ్యలో మహిళలు ప్రత్యేకంగా అలంకరించిన కలశాలతో స్థానిక రామాలయం నుంచి తీసుకువచ్చిన మంచినీటితో శతఘటాభిషేకం నిర్వహించారు. అనంతరం రాత్రి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన వాహణంపై ప్రతిష్టింపజేసి పట్టణ



పువీధుల గుండా రథోత్సవం నిర్వహించారు. వేడుకల్లో మార్కండేయ స్వామి ఆలయ అధ్యక్షులు గోశిక నర్సింహా, ప్రధాన కార్యదర్శి గోశిక బావనారుషి, ఉపాధ్యక్షులు గంజి వెంకటేశం, బడుగు సుజాత నర్సింహా, వనం హరిక్రిష్ణ, సుంచు రాజు, గోశిక పూర్ణచందర్, రుద్ర యాదగిరి, పాపని రామకృష్ణ, నోముల లత రఘునాధ్, మాజీ ఎంపిపి చిక్కా నర్సింహా, మాజీ మార్కెట్ చైర్మన్ బడుగు లక్ష్మయ్య, బడుగు బలరాములు, గోశిక అంజయ్య, బడుగు శ్రీరాములు, గోశిక విఠలేశ్వర్, గుర్రం వెంకటేశం, వనం ధనుంజయ య్య, గుర్రం పాండురంగం, బడుగు బలరాములు, గోశిక స్వామి, వనం ధనుంజయ్య, తిరందాసు రామలింగం, గోశిక కరుణాకర్, గోశిక సుమతి, గోశిక రవి, బాలరాజు, జయప్రకాష్, గోశిక వినయ్‌కుమార్, గోశిక బాలనర్సింహా, భాస్కర్, భజన మండలి గౌరవ అధ్యక్షులు గోశిక భిక్షపతి, గజం మారయ్య, పోలోజు రాజు, బడుగు సావిత్రి, దోర్నాల శంకరయ్య, పోలోజు వెంకటాచారి, కాసోజు గిరిధర్‌చారి, పులిపాటి పుష్ప, కోణం వినోద, గోశిక బాలనర్సింహా, బడుగు జయప్రకాష్, బడుగు వెంకటేశ్వర్లు, గోశిక క్రిష్ణ తదితరలున్నారు.

## శివ స్వాములకు అన్నదానం



*చౌటుప్పల్, జనవరి 29 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని శ్రీశ్రీశ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయ ప్రాంగణంలోని శివదీక్షా సన్నిదానంలో శివ దీక్షా స్వాములకు ఊదరి యాదయ్య-విజయ దంపతులు అన్నదానం చేశారు. శివ దీక్షా పరులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన పోషకులను శివ స్వాములు ఆశీర్వదించారు. కార్యక్రమంలో గురుస్వాములు ఆదిమూలం శంకర్, జూలు శంకరయ్య, కుక్కల నర్సింమా, బీమగోని శ్రీరాములు, దోటి రమేష్, కొయ్యడ కృష్ణ, వెంకటరమణ, వీరమల్ల దాసు, బూరుగు ప్రభాకర్, ముప్పిడి కృష్ణ, సదానంద, సింగనబోయిన రమేష్, శ్యామల సత్తిబాబు, సుర్వి నరసింహా, మధుసూదన్, వెన్నమల్ల రాజు, అర్చకులు సంతోష్‌కుమార్ తదితరులున్నారు.

## మోడీ సంక్షేమ పథకాలు ఆదర్శనీయం

*చౌటుప్పల్, జనవరి 29 ప్రభాతవార్త*



దేశంలో ప్రధాని మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నేడు ప్రపంచ దేశాలకు ఆదర్శనీయంగా నిలుస్తున్నాయని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డా॥గొంగిడి మనోహర్‌రెడ్డి అన్నారు. ప్రధాని మోడీ ఆదివారం నిర్వహించిన మన్‌కీబాత్ కార్యక్రమాన్ని ధర్మోజిగూడెంలోని హోటల్‌లో గ్రామ ప్రజలతో కలిసి ఆయన టీవీలో వీక్షించారు. లింగోజిగూడెంలో రామనగోని శంకరయ్య ఆద్వర్యంలో ప్రజలు, బిజెపి నాయకులు మన్‌కీబాత్‌ను వీక్షించారు. అనంతరం మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజలు ఇక నుంచి ప్రతి మాసం చివరి ఆదివారం ఒక రామాలయంగా, ఒక మహా భారతంగా చూసుకునే అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాల్లో బిజెపి మండల అధ్యక్షులు రిక్కల సుధాకర్‌రెడ్డి, పక్కీరు శ్రీనివాస్‌రెడ్డి, కొంతం బుచ్చిరెడ్డి, పిసాటి దామోదర్‌రెడ్డి, కొంతం కృష్ణారెడ్డి, గునుగంటి స్వామిగౌడ్, పిసాటి భరత్‌రెడ్డి, వెంకట్‌ఎరడ్డి, సునిల్‌రెడ్డి, సత్తిరెడ్డి, మల్లారెడ్డి, వెంకటేవం, రాజు, గుర్రం రవీందర్, పిసాటి మల్లారెడ్డి, జాల సాయిబాబా, పిసాటి హరీష్‌రెడ్డి, గుర్రం భీష్మ, చిన్నం శ్రావణ్‌కుమార్, పిసాటి నర్సిరెడ్డి, ఎంగలి మహిపాల్ తదితరులున్నారు.

## మాస్టర్‌డాన్స్ అకాడమీ ప్రారంభించిన చందునాయక్

*కొండమల్లేపల్లి,29జనవరి,ప్రభాతవార్త:*

కొండమల్లేపల్లి మండలంలోని ఎస్‌వి కాంప్లెక్స్‌నందు నూతన మాస్టర్‌డాన్స్ అకాడమిని ఆదివారం జనసేన పార్టీ నాయకులు చందునాయక్ ముఖ్య అతిథిగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ పట్టణంలో క్రాంతి మాస్టర్ స్టూడెంట్ ఎస్‌విటి ఆధ్వర్యంలో జరిగిన స్పోర్ట్స్ అసోసియేషన్‌లో ఎన్నోప్రోగ్రాంలలో చురుకుగా పాల్గొని మంచిపేరు తెచ్చుకున్నారని,అంచెలంచెలుగా ఎదిగి మంచి మాస్టర్‌గా నరహరి గుర్తింపు పొంది ,డాన్స్ అకాడమి ఏర్పాటుచేయడం అభినందనీయం అన్నారు.ఇలాంటి యువ మాస్టర్‌కు అందరి ఆశిస్సులు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చందునాయక్‌తోపాటు ఆప్తలిక్ డాక్టర్ రమావత్ దేవ్ నాయక్, సంతోష్, ప్రేమ్,నరేష్,శంకర్,డాన్సర్లు ,తదితరులు పాల్గొన్నారు.

## ఫలించిన యువజన కాంగ్రెస్ పోరాటం: రాజారమేష్‌యాదవ్

*హాలియా, ప్రభాతవార్త జనవరి 29:*



ఎస్.ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు అదనపు మార్కులను కలపాలని, హైకోర్టు అదేవాలను అమలు చేయాలని గతకొద్ది రోజులుగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి అద్వర్యంలో చేపట్టిన అందోళన ఫలితంగా రాష్ట్ర ప్రుతవం అదనంగా 7 మార్కులను కలుపుతూ ఉత్తర్వులను జారీ చేసిందని జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్ అన్నారు. హైకోర్టు అదేశాలను అమలుపర్చకుండా జాప్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వంపై యువజన కాంగ్రెస్ అధ్వరయంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున నిరసనలు, కలెక్టరేట్ల ముట్టడి, రహదారుల దిగ్బందం చేపట్టడం ద్వారా అరవై వేల మంది ఎస్.ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు యువజన కాంగ్రెస్ వల్ల న్యాయం జరిగిందన్నారు. ?లాగే , ప్రజలు, నిరుద్యోగ యువత, రైతుల పక్షాన యువజన కాంగ్రెస్ పోరాడుతుందని పేర్కొన్నారు.

## జనాబా దామాషా ప్రకారం బడ్జెట్ చెల్లించాలి



*తిరుమలగిరి జనవరి 29 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం రానున్న బడ్జెట్ సమావేశంలో కులాలవారీగా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయించాలని బిసి స ంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర ఉపాధ ్యక్షులు తన్నీరు రాంప్రభు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని బిసి సంక్షేమసంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్రం వచ్చి 8 సంవత్సరాలు అవుతున్నా ఇప్పటి వరకు బిసిలకు స్వయం సహాయక రుణాలు, చేతివృత్తు లు, కులవృత్తులు చేసుకునే వారికి ఎటువంటి ఆర్థిక సహాయ సహకారాలు అందించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. బిసి యువకులకు ఉద్యోగావకాశాలు రాక, వ్యాపారాలు పెట్టుకునే స్థోమత లేక ఇబ్బంది పడుతున్నా రన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బడ్జెట్ సమావేశాల్లో బిసిలకు జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయించా లని కోరారు. ఈ కార ్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం నాయకులు అనంతుల శ్రీనివాస్‌గౌడ్, అంబటి నరేష్‌గౌడ్, శీల ఉపేందర్, కాసాని శ్యాం, ప్రసాద్, అంజయ్య, ఉపేందర్, లింగయ్య, మహేష్, నాగరాజు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా ఉమామహేశ్వర స్వామి కల్యాణోత్సవం

*చౌటుప్పల్, జనవరి 29 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం జైకేసారం గ్రామంలోని శ్రీశ్రీశ్రీ ఉమామహేశ్వర స్వామి కల్యాణ మహోత్సవ వేడుకలను ఆదివారం కన్నుల పండుగగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన కల్యాణ మండపంలో ఉత్సవ మూర్తులను ప్రతిష్టింపజేసి వ్యవస్థాపక అధ్యక్షులు, ఆలయ ధర్మకర్త తిరందాసు ధనుంజయ్య-భ్రమరాంబ దంతపలతో కల్యాణం కన్నుల పండుగా నిర్వహించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం భజన మండలి కోలాట భక్తులతో స్వామి వారిని ఊరేగింపు నిర్వహించారు. వేడుకల్లో గంజి మల్లికార్జున్-ఉమ, గంజి జనార్ధన్, విడెం సత్తయ్య, కడవేరు చంద్రం, కరుణాకర్, జగన్నాధం, తాటి సత్తయ్య, కర్నాటి బాలరాజు, తిరందాసు రాఘవులు తదితరులున్నారు.

# అనాథల హరిగోశ దీక్షకు అనాథలు తరలిరావాలి

నాంపల్లి, జనవరి 29 (ప్రభాతవార్త)

నేడు హైద్రాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద అనాథ పిల్లల సమస్య పరిష్కారం కోసం జరిగే అనాథల హరిగోశ దీక్షకు గ్రామాల నుండి అనాథలను తీసుకురావాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బుషిపాక శాంతికుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెడతామని చెప్పి అధికారంలోకి వచ్చిన బిజెపి ఎనిమిది సంవత్సరాలు గడుస్తున్నా బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టలేదన్నారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో సరైన నిర్ణయం తీసుకోకుండా మాదిగలను నిలువునా మోసం చేసిందన్నారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వంపై యుద్ధం చేసి రానున్న పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడానికి మాదిగ జాతి మరో పోరాటానికి సిద్ధం కావాలన్నారు. ఫిబ్రవరి 1న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్ర ముఖ్య కార్యకర్తల సమావేశంలో గ్రామ, మండల నూతన కమిటీలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.



ఈ కార్యక్రమంలో బుషిపాక నరేష్, గాదెపాక యాలాద్రి, పూదరి సైదులు, ఊరిపక్క వెంకటయ్య, మంగి మహేష్, గడ్డం శ్రీను, ఎదుల్ల కోటేష్, బుషిపాక ప్రశాంత్, రాంబాబు, వెంకటయ్య, అబ్బాస్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ కార్మికుల వేతనాలు చెల్లించాలి

నడిగూడెం, జనవరి 29 (ప్రభాతవార్త)



గ్రామపంచాయితీల్లో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు నాలుగు నెలలుగా బకాయిపడిన దునన వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు సోమపంగు రాధాకృష్ణ డిమాండ్ చేశారు. స్థానికంగా గ్రామపంచాయితీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్(సిఐటియు అనుబంధం) సమావేశం ఆదివారం చిమట నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ నాలుగు మాసాలుగా వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కార్మికులకు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ఏడాదికి రెండు జతల దుస్తులు, చెప్పులు, టవల్స్ తదితర మెటీరియల్‌ను ఇవ్వాలని కోరారు. కలెక్టర్, డీపీవోలు ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ మండల స్థాయిలో అధికారులు, ప్రజాప్రతినిధులు అమలు చేయడం లేదన్నారు. కార్మికులకు నెలకు రూ. 8500 వేతనం ఇవ్వాలన్నారు. ఈ వేతనాల పంపిణీలో కొన్ని అవకతవకలు చోటు చేసుకుంటున్నాయన్నారు. లేని పక్షంలో ఆందోళన చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న, కార్మికులు శ్రీను, వెంకన్న, సుభాన్, వీరస్వామి, వీరయ్య, నాగభూషణం, రామకృష్ణ, అంజయ్య, మధుసూదన్, తిరువయ్య తదితరులు పాల్గొన్నారు.

# 29 ఏళ్ల కలయిక అవధులు లేని ఆనందం

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మోతె, జనవరి 29, (ప్రభాతవార్త):

1993/94 విద్యా సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం మండలంలోని మామిల్లగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఆనాటి మధుర స్మృతులను అందరు గుర్తు చేసుకుని ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా తమ గురువులను శాలువాలతో సత్కరించి మెమొంటోను అందజేశారు. ఉన్నత పదవుల్లో, ఉద్యోగాల్లో, ఇతర దేశాల్లో సైతం ఉన్న 70 మంది మిత్రులు కలిసి తమ గత స్మృతులను గుర్తు చేసుకుని ఉల్లాసంగా ఉడిపారు. విద్యార్థులందరూ కలిసి పాఠశాలలకు బీరువాను అందజేయనున్నట్లు తెలిపారు. వారి ఉపాధ్యాయులు అమృతారెడ్డి, జనార్దన్, నరసింహారావు, శర్మ,



ఎంఎల్ఎన్‌రెడ్డి, గార్లపాటి వెంకట్‌రెడ్డి, అంబటి వెంకటరెడ్డి, వెంకన్న, నారాయణ, పాల్గొనగా పూర్వ విద్యార్థులు ఎస్‌కె సిద్దు, ఎండి సయ్యద్‌మియా, ఉపేందర్, జె. రమేష్, పి. శ్రీనివాస్‌రెడ్డి, ఎం. ప్రభాకర్‌రెడ్డి, పాపారావు, గోవిందరెడ్డి, శేషిరెడ్డి, ఆర్ వెంకటరెడ్డి, రాంరెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి

## జడ్పిటీసీ దావుల వీరప్రసాద్

అర్వపల్లి, జనవరి 29, (ప్రభాతవార్త):



ఫిబ్రవరి 1 నుండి జరిగే అర్వపల్లి శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహా స్వామి బ్రహ్మోత్సవాలను అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని జడ్పిటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్ కోరారు. ఆదివారం అర్వపల్లిలోని దేవాలయ ప్రాంగణంలో బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ చిర్లంచర్ల విద్యాసాగర్, సర్పంచ్ బైరబోయిన సునీత రామలింగయ్య, ఎంపిటీసీ కనుక పద్మ శ్రీనివాస్, ఉపసర్పంచ్ పులిచర్ల ప్రభాకర్, గ్రామశాఖ అధ్యక్షులు కడారి నరేష్, ఆలయ దర్మ కర్తలు కోటమర్తి మల్లయ్య, పులిచెర్ల ప్రభు, జూనియర్ అసిస్టెంట్ పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, వంశపారంపర్య, అర్చకులు రాంబాబు, అయ్యగారు, ఆనంద్, దీక్షితులు, పవన్, బిఆర్ఎస్ నాయకులు దావుల లింగయ్య, బైరవైన పెద్దలు, కృష్ణమూర్తి, నరేష్, శ్రీనివాస్, ఉషయ్య, వెంకన్న, రాజలింగం, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వేధింపులపై మౌనం వీడాలి

నూతనకల్, జనవరి 29, (ప్రభాతవార్త):



బాలికలు తాము ఎదుర్కొంటున్న హింసలపై మౌనం వీడి మాట్లాడాలని ఎంవీ ఫౌండేషన్ మండల బాధ్యతలు చిప్పలపల్లి రవి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని యడవెల్లి గ్రామంలో ఎంవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కిశోర బాలికల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో లైంగిక నేరాల నుండి బాలల రక్షణ చట్టంపై అవగాహన కల్పించారు. బాలికల పట్ల తదేకంగా చూడడం, ద్వంద్వ అర్థాలు వచ్చే మాటలు మాట్లాడడం, సైగలు చేయడం, వెంబడించడం, బూతు సాహిత్యం చూపించటం, షేర్ చేయడం వంటివి లైంగిక వేధింపుల కిందకి వస్తాయని తెలిపారు. వేధింపులకు గురైతే విషయం తల్లిదండ్రులకు స్నేహితులతో పంచుకోవాలని, తద్వారా పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కిషోర్ బాలికల ప్రతినిధులు, కొరివి అంజలి, బి. శిరీష, సాయి ప్రియ, డి. అనూష, ది. దివ్య, చందన, వైష్ణవి, వర్షిత, భవాని తదితరులు పాల్గొన్నారు.

# టగ్ ఆఫ్ వార్ జిల్లా అధ్యక్షులుగా కుంచాల

తుంగతుర్తి, జనవరి 29, (ప్రభాతవార్త):

టగ్ ఆఫ్ వార్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా మండల పరిధిలోని అన్నారం గ్రామానికి చెందిన కుంచాల శ్రీనివాస్‌రెడ్డి ఎంపికయ్యారు. ఈ మేరకు నల్గొండ పట్టణంలోని ఎస్‌వీఆర్ గార్డెన్స్‌లో సూర్యాపేట జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శిగా కలంచర్ల లింగయ్య యాదవ్ ఉపాధ్యక్షులుగా సతీష్ సౌనయ్య కమిటీ మెంబర్స్‌గా నవీన్ సతీష్ లింగయ్యలు ఎన్నికయ్యారు. ఎన్నికల పర్యవేక్షణ అధికారులుగా అయూబ్ ఖాన్, బ్రాహ్మనందం జానకిరాం, సూర్యాపేట డీఎస్‌డీఓ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



# గౌడ బందును ఏర్పాటు చేయాలి

నూతనకల్, జనవరి 29, (ప్రభాతవార్త):

రాష్ట్ర ప్రభుత్వం గౌడ కులస్తుల సమగ్ర అభివృద్ధి కోసం గౌడ బందును వెంటనే ఏర్పాటు చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు చిత్తలూరు నారాయణగౌడ్, ఉపాధ్యక్షులు బిక్కి బుచ్చయ్యగౌడ్‌లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని సాయిరాం ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన గౌడ ఆత్మీయ సమ్మేళన సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వానికి, ఎక్సైజ్ శాఖ ద్వారా గౌడ కులస్తుల తరతరాల నుండి శిస్తురూపంలో ఆదాయం కల్పిస్తున్న గౌడ కులస్తులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. అధిక జనాభా కలిగిన గౌడ కులస్తులకు ప్రభుత్వ బడ్జెట్లో ప్రత్యేకమైన బడ్జెట్ను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తులో మరణించిన వారికుటుంబ సభ్యులకు పది లక్షల ఎక్స్గ్రేషియాను 15 రోజులలోపు అందించాలని, పించన్లు 5000 రూపాయలకు పెంచాలని, ప్రతి మండల కేంద్రంలో నీర ప్రాజెక్టు ఏర్పాటు చేసి గౌడ నిరుద్యో యువతకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామంలో గౌడ కుల సంఘ భవనమును నిర్మాణం ఏర్పాటు చేయాలని అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గుండగాని రాములుగౌడ్, తొట్ల ప్రభాకర్‌గౌడ్, చొగాని శ్రీనివాస్‌గౌడ్, తండు సత్యనారాయణ, ఉప్పలయ్య, బిక్షం, కప్పల రాంమ్మూర్తిగౌడ్, జలగం మల్లేష్‌గౌడ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## జాతీయస్థాయి కరాటే పోటీల్లో శిరీన్‌రెడ్డి ప్రతిభ

నకిరేకల్, జనవరి 29 ప్రభాతవార్త




జాతీయస్థాయి కరాటే పోటీల్లో నకిరేకల్‌కు చెందిన గుండా శిరీన్‌రెడ్డి చక్కటి ప్రతిభను కనబరిచారు. ఈమేరకు ఆదివారం మేడ్చల్‌లో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో శిరీన్‌రెడ్డి పాల్గొని ప్రథమ బహుమతిని సాధించింది. మూడవ తరగతి చదువుతున్న శిరీన్‌రెడ్డి కరాటేలో చక్కటి ప్రతిభను కనబర్చడంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా శిరీన్‌రెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుడు గుండా జలంధర్‌రెడ్డి కూతురు. ఈ సందర్భంగా గుండా జలంధర్‌రెడ్డి మాట్లాడుతూ తమ కూతురు ప్రథమ బహుమతిని సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

కట్టంగూర్, జనవరి 29 ప్రభాతవార్త



పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం కట్టంగూర్ మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత యందు విద్యనభ్యసించిన 1983-88 పదోతరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పూర్వ విద్యార్థులంతా కలిసి తాము చదువుకున్న పాఠశాల ఆవరణలో నిర్వహించిన సమ్మేళనంలో పూర్వ విద్యార్థులంతా సమావేశమయ్యారు. 30 ఏండ్ల క్రిందటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం గురువులను శాలువాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులు ఆనాటి ప్రధానోపాధ్యాయులు దశరథరెడ్డి, ఉపాధ్యాయులు రమాదేవి, సుజాత, కత్తుల శంకర్, విద్యాసాగర్, సత్యనారాయణరెడ్డి హాజరుకాగా పూర్వ విద్యార్థులు ఆదిమూల.

## మట్టిలో మాణిక్యాలను వెలికితీయడమే లక్ష్యం

డిండి, జనవరి 29 ప్రభాతవార్త

మట్టిలో మాణిక్యాలను వెలికితీయడమే లక్ష్యమని మండలస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు వరికుప్పల శేఖర్ అన్నారు. ఈమేరకు ఆదివారం ఆయన డిండి మండలపరిధిలోని వీరబోయినపల్లి సమీపంలోని కిష్టంపల్లి గేటు వద్ద జరుగుతున్న క్రికెట్ పోటీలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రికెట్ పోటీలను నిర్వహించి ప్రతిభ ఉన్నవారిని గుర్తించి వారిని ఉన్నతస్థాయికి తీసుకువెళ్లడమే లక్ష్యమన్నారు. త్వరలోనే డివిజన్‌స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తామని, ముఖ్యఅతిథిగా ప్రముఖ క్రికెటర్ వి.వి.ఎస్.లక్ష్మణ్‌ను తీసుకువస్తామని వెల్లడించారు. క్రీడాకారులకు తమ సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా నూతనంగా మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా డి.సురేష్, అధ్యక్షులుగా వరికుప్పల శేఖర్, ప్రధాన కార్యదర్శులుగా వరికుప్పల సైదులు, వరికుప్పల వెంకటేష్, సహాయ కార్యదర్శిగా వరికుప్పల రాజు, డి.వినోద్, వరికుప్పల మహేష్, కార్యనిర్వాహక సభ్యులుగా డి.హరీష్, డి.నవీన్, డి.శ్రీకాంత్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## అంగరంగ వైభవంగా కళ్యాణం

అర్వపల్లి, జనవరి 29, ప్రభాతవార్త:



తిమ్మాపురం గ్రామ శివారులో అఖండ జ్యోతి స్వరూప శ్రీ సూర్యనారాయణ స్వామి క్షేత్రంలో రథసప్తమి పురస్కరించుకొని ఉష పద్మిని ఛాయా సమేత శ్రీ నారాయణ స్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకులు కాకులారపు జనార్ధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి ఉద్యోగుల సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

నకిరేకల్, జనవరి 29 ప్రభాతవార్త



జిల్లాలో ఐకెపి ఆధ్వర్యంలో పనిచేస్తున్న విఓఎల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆదివారం నకిరేకల్‌లోని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య క్యాంపు కార్యాలయంలో ఆయన కలిసి వినతిపత్రం అందజేశారు. ఈమేరకు ఐకెపి,విఓఎల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు సిలివేరు ప్రభాకర్ ఆధ్వర్యంలో నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న సభ్యులు సంఘం జిల్లా అధ్యక్షురాలు సిలివేరు శోభారాణి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ ఐకెపిలో పనిచేస్తున్న విఓఎల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి వారి సమస్యలను పరిష్కరిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి మాద ధనలక్ష్మినగేష్‌గౌడ్, మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు ప్రగడపు నవీన్‌రావు, తారకమ్మ, సావిత్రి, లలిత, బాలకృష్ణ, బండి నాగమ్మ, గద్దపాటి నగేష్, సుజాత, రెహానాబేగం, లక్ష్మి, శ్రీలత, వనజ, శోభ, రాణి పాల్గొన్నారు.

## రంజాన్ తోఫాను పెంచాలని తహశీల్దార్‌కు వినతి

డిండి, జనవరి 29 ప్రభాతవార్త

రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం కుటుంబాలకు ఇచ్చే రంజాన్ తోఫానును మండలంలోని మైనార్టీలకు పెంచాలని కోరుతూ మండల కోఆప్షన్ సభ్యులు మహ్మద్ జహంగీర్ మండల తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈమేరకు డిండి మత్స్య సహకార సంఘం చైర్మన్ మేకల సాయన్నతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ గతంలో తక్కువ మందికి ఇచ్చేవారని, ఇది సరిపోవడంలేదని మండల వ్యాప్తంగా 500మంది కుటుంబాలకు అందజేయాలని కోరారు.

## గౌడ జనహక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శిగా మల్లయ్యగౌడ్

మోతె, జనవరి 29, ప్రభాతవార్త:



గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శిగా మోతె గ్రామానికి చెందిన నరరికంటి మల్లయ్యగౌడ్ ఎంపికయ్యారు. ఆదివారం నూతనకల్ మండల కేంద్రంలో జరిగిన జిల్లా సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించి గీత కార్మికుల అభివృద్ధికి ప్రభుత్వం చేయూతనివ్వాలని అన్నారు. చౌగాని శ్రీనివాస్‌గౌడ్, చిత్తలూరి విజయ్‌కుమార్‌గౌడ్, వెంకటేశ్వర్లుగౌడ్, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ ఇంచార్జ్ కారింగుల శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షులు మామిడి సీతారాంగౌడ్, ప్రధాన కార్యదర్శి కేశాని వెంకన్నగౌడ్, సర్వారం సొసైటి వైస్ చైర్మన్ పల్స్ మల్సూర్‌గౌడ్, జగన్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

మోత్కూరు, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భారత జాగృతి యాదాద్రి జిల్లా యూత్ కన్వీనర్ సకినాల వివేక్ కోరారు. ఆదివారం మోత్కురులో విలేకర్లతో మాట్లాడుతూ .. కంటి వెలుగు కార్యక్రమం దేశానికి వెలుగు లాంటిదని, సర్కారు వైద్యం వద్దు అనేరోజులు పోయి సర్కారు వైద్యమే కావాలనే విధంగా కేసిఆర్ ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమం చేపట్టిందని ఆయన తెలిపారు.

# తగ్గిన హుండీ ఆదాయం

### బ్రహ్మోత్సవాల హుండీ ఆదాయం 6 లక్షలు

నార్కట్‌పల్లి, జనవరి 29 ప్రభాతవార్త

అంగరంగ వైభవంగా నిర్వహించిన పార్వతీ జడలరామలింగేశ్వర స్వామి వార్ల కళ్యాణ ఉత్సవాలకు వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్లకు సమర్పించిన కానుకలు 6,18,725 లక్షల రూపాయలు వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.కాగా గత సంవత్సరం ఈ ఆదాయం రూ.10 లక్షల పైచిలుకు ఉండే కానీ ఈ సారి స్వామి వారి కళ్యాణ మండపం నిర్మాణం పూర్తి కకపోవడంతో కళ్యాణ టిక్కెట్లు విక్రయించలేదు. కళ్యాణోత్సవంలో పాల్గొనడానికి కొనుగోలు చేసే ఈ టిక్కెట్ల విలువ రూ.1000 ఉండేది, ప్రతి సంవత్సరం దాదాపు 2-3 వేల మంది ఈ టిక్కెట్లను కొనుగోలు చేసేవారు, దీంతో ఆదాయం భారీగా తగ్గింది.

## కనీస సౌకర్యాలు లేక భక్తుల ఇబ్బందులు

నార్కట్‌పల్లి, జనవరి 29 ప్రభాతవార్త

తెలంగాణ లోనే అతిపెద్ద శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీశ్రీ పార్వతీజడల రామలింగేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలకు రాష్ట్రం నలుమూలల నుండే కాకుండా ఇతర ప్రాంతాలనుండి కూడా అధిక సంఖ్యలో విచ్చేస్తున్న భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు చెర్కుపల్లి శాంతి కుమార్ ఆరోపించారు.చెర్వుగట్టు క్షేత్ర ప్రాశస్త్యం పెరుగుతూ ఎంతో అధిక సంఖ్యలో భక్తులు హాజరవుతున్నప్పటికీ దేవస్థానానికి అధిక మొత్తంలో ఆదాయం లభిస్తున్నా సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని ఆయన అన్నారు.

## విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

డిండి, జనవరి 29 ప్రభాతవార్త



విద్యుదాఘాతానికి గురై ఎద్దు మృత్యువాతకు గురైన సంఘటన మండలంలోని గోనకల్ శివారులో చోటు చేసుకుంది. ఇందుకు సంబం ధించి రైతు తుమ్మల తిరుప తిరెడ్డి అందించిన వివరాల ప్రకారం ఎద్దును మేత కోసం వదలగా ప్రమాదవశాత్తు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెల్లడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందింది. ఈమేరకు ఎద్దు విలువ రూ.50వేలకు పైగా ఉంటుందని బాధిత రైతు కన్నీరు,మున్నీరుగా విలపిస్తూ చెప్పారు.

## టీయూడబ్ల్యూజే డివిజన్ అధ్యక్షులుగా ఆంజనేయులు యాదవ్ నియామకం

దేవరకొండ, జనవరి 29, ప్రభాతవార్త:



తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు దేవరకొండ డివిజన్ అధ్యక్షునిగా కొమ్మినేని ఆంజనేయులు యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎనుకొని నియా మక పత్రాన్ని జిల్లా అధ్యక్షులు గుండ గోని జయశంకర్‌గౌడ్ అంద జేశారు. గత కొన్ని ఏళ్లుగా జర్న లిస్టుల సంక్షేమం కోసం అహర్నిశలుగా కృషి చేస్తు న్నందున వారి సేవలను గుర్తించి ఈ బాధ్యతలను జిల్లా అధ్యక్షులు గుండగోని జయశంకర్ గౌడ్ అప్పగించారు. ఈ సందర్భంగా నూతన డివిజన్ అధ్యక్షులు కొమ్మినేని ఆంజనేయులు యాదవ్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఇచ్చిన ఈ బాధ్యతను వమ్ము చేయకుండా తమ వంతు బాధ్యత యుతంగా పని చేస్తూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం క్రియాశీలకంగా పోరాడు తామన్నారు. తమ నియామకానికి కృషి చేసిన ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, జిల్లా అధ్యక్షులు గుండగోని జయశంకర్‌గౌడ్, జిల్లా రాష్ట్ర నాయకులకు దేవరకొండ డివిజన్ జర్నలిస్టులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వీరి ఎంపిక పట్ల దేవరకొండ డివిజన్ జర్నలిస్టులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వీరి ఎంపిక పట్ల దేవరకొండ డివిజన్ జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు.

## పోటీ పరీక్షకు హాజరువుతున్న అభ్యర్థుకు స్క్రీనింగ్ టెస్ట్

### ఫోకస్ అకాడమి

*నల్లగొండ కల్చరల్,29జనవరి,ప్రభాతవార్త:*



పట్టణంలోని ఎలిమినేటి మాధవరెడ్డి పోలీస్ ఆడిటోరియంలో గ్రూప్4 పరీక్షకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఫోకస్ అకాడమి ఆధ్వర్యంలో ఆదివారం స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు స్థానిక వార్డు కౌన్సిలర్ యామా దయాకర్, మాజి మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ దుబ్బ అశోక్ సుందర్, నల్లగొండ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సభ్యులు అయితగాని స్వామి గౌడ్, దర్వేశిపురం రేణుక ఎల్లమ్మగుడి మాజి చెర్మన్ కంచరకుంట్ల గోపాల్‌రెడ్డి, రిటైర్డ్ వార్డెన్స్ సంఘం అధ్యక్షుడు పాదురి ఇంద్రసేనారెడ్డి, ప్రముఖ కవి మునాస వెంకన్న, ఏపిఎస్ అమరేంద్ర మోహన్, పిఏ రాంప్రసాద్,వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు సంఘం పట్టణ అధ్యక్షుడిగా ఎల్లబోయిన

*తుంగతుర్తి, జనవరి 29, ప్రభాతవార్త:*

తుంగతుర్తి మున్నూరుకాపు సంఘం పట్టణ కమిటీ అధ్యక్షుడిగా ఎల్లబోయిన బిక్షం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆ సంఘం



ఆద్వర్యంలో పట్టణ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. అద్యక్షుడిగా ఎల్లబోయిన బిక్షం, గౌరవాధ్యక్షులుగా కాసం మల్ల య్య, కోల వెంకటరామ నర్సయ్య, షేరి సూర్యప్రకాష్, ఎల్లబోయిన అజయ్, రాజేంద్రప్రసాద్, ఉపా ధ్యాక్షులుగా గుజ్జ వేణు, పెదబోయిన అజయ్, పప్పుల వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా ఎర్ర నాగయ్య, కోశాది కారిగా గుజ్జ బాస్కర్, కార్యదర్శులుగా నెల్లురు ప్రకాశం, చెవ్వ వెంకటేశ్వర్లు, ఆకుల్ రమేష్, కోల నరేందర్‌తో పాటు మరో 15 మందిని కార్యవర్గ సబ్యులుగా ఎన్నుకున్నారు. ఈ మేరకు అద్యక్షులు బిక్షం మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేయడంతో పాటు సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. త్వరలో తుంగతుర్తిలో మున్నూరు కాపు సంఘం భవనాన్ని ఏర్పాటు చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. తనని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## గౌడ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శిగా సోమన్న

*ఆత్మకూర్ఎస్, జనవరి 29, ప్రభాతవార్త:*



గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శిగా మండల పరిధిలోని నసీంపేట గ్రామానికి చెందిన దంతూరి సోమన్న ఎంపికయ్యారు. ఆదివారం నూతనకల్ మండల కేంద్రంలో జరిగిన జిల్లా సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు తెలిపారు. అనంతరం ఆత్మకూర్ విలేకరులతో ఆయన మాట్లాడుతూ గౌడ గీత కార్మికులకు 5000 రూపాయలు ప్రతి గ్రామానికి 5 ఎకరాలు భూమిని ప్రభుత్వ కేటాయించాలన్నారు. చట్టసభల్లో 40 శాతం రిజర్వేషన్ కల్పించి గీత కార్మికుల అభివృద్ధికి ప్రభుత్వం చేయూతనివ్వాలని డిమాండ్ చేశారు. చౌగాని శ్రీనివాస్‌గౌడ్ చిత్తలూరి విజయ్‌కుమార్‌గౌడ్, వెంకటేశ్వర్లుగౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపిక పట్ల మండల అద్యక్షులు జలగం మల్లేష్, ఆ సంఘం నాయకులు బిక్షంగౌడ్, ప్రవీన్‌గౌడ్, లింగయ్యగౌడ్, జానయ్య, వెంకటనర్సు, /శ్రీను, వెంకన్నలు హర్షం వ్యక్తం చేశారు.

## ఆహార అలవాట్లపై అవగాహన

### ఆరోగ్యభారతి

*చింతపల్లి,29జనవరి,ప్రభాతవార్త:*



మండల పరిధిలోని మాల్ వెంకటేశ్ నగర్‌లో గల పబ్బతి ఆంజనేయస్వామి మందిరంలో నేటి సమాజంలోని మానవుని ఆహార అలవాట్లపై ఆరోగ్యభారతి వారి ఆధ్వర్యంలో ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ప్రముఖ వైద్యులు శ్రీరంగాచార్యులు ముఖ్యఅతిధిగా విచ్చేసి మాట్లాడుతూ అనార్యోగ బారిన పడకుండా ఉంటటానికి ఎలాంటి ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలో వివరించారు. నేటి సమాజంలో సైన్స్ విజ్ఞానం పెరిగిపోతున్న దృష్ట్యా మానవుని ఆహారపు అలవాట్లుకూడా మారిపోతున్నాయని, దీంతో ఎంతో కాలం మనుగడ సాధించలేకపోతున్నారని , సమయ పాలన లేకుండా తీసుకునే ఆహార అలవాటులో మార్పులు చేర్పులతో మానవుడు అనారోగ్యానికి గురయ్యే పరిస్థితులు ఎదురవుతున్నాయని తెలిపారు. శారీరక శ్రమతో పాటు ఆహార అలవాట్లను మార్చుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు భగద్గీత పుస్తకాలను పంపిణి చేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవేంద్రానంద దాస్, రిటైర్డ్ ఉద్యోగి శ్యామ్ సుందర్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్రామశాఖల ఏర్పాటు

*చింతపల్లి,29జనవరి,ప్రభాతవార్త:*

చింతపల్లి కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని



పలు గ్రామాలలో గ్రామశాఖలు ఏర్పాటు చేయడం జరిగింది. బోటిమీది తండా, పాలెం తండా, మాదనాపురం ,చాకలి శెరిపల్లిలలో గ్రామశాఖలు ఏర్పాటు చేశారు. బోటిమీది తండా గ్రామ శాఖ అధ్యక్షుడిగా నేనావత్ జవహర్, ప్రధాన కార్యదర్శిగా బానావత్ శ్రీకాంత్, కోశాధికారిగా నేనావత్ గోపాల్, పాలెం తండా గ్రామ శాఖ అధ్యక్షుడిగా సబావత్ శంకర్,, ప్రధాన కార్యదర్శిగా ఇస్లావత్ నర్సింహ్మా, కోశాధికారిగా ఇస్లావత్ రెడ్డిని ఎన్నుకున్నారు. మదనాపురం గ్రామ శాఖ అధ్యక్షుడిగా మాదరగోని వెంకటయ్య, ప్రధాన కార్యదర్శిగా పడాల జంగయ్య, కోశాధికారిగా డెరెంగుల యాదగిరిని ఎన్నుకున్నారు. చాకలి శేరుపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడిగా బూడిద చినవెంకటయ్య, ప్రధాన కార్యదర్శిగా మద్దెల శ్రీను, కోశాధికారిగా బోలగోని యాదయ్యని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, వర్కింగ్ ప్రెసిడెంట్ కాసారపు శ్రీను, జిల్లా నాయకులు దొంతం సంజీవరెడ్డి, గడ్డం పురుషోత్తం రెడ్డి, అంగిరేకుల గోవర్ధన్, వెంకటయ్యగౌడ్, శేఖర్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ ఎల్. వెంకటయ్య, కోఆప్షన్ సభ్యుడు జహంగీర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ యాదవ్, మాజి జెడ్‌పిటిసి హరినాయక్, జంగిటి నరసింహ్మా, నల్ల సుదాకర్‌రెడ్డి, మాజి ఎంపిటిసి గుణమోని కొండల్ యాదవ్ పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

### బీఆర్ఎస్ పార్టీ జిల్లా అద్యక్షులు, ఎమ్మెల్యే రవీంద్రకుమార్

*దేవరకొండ, జనవరి 29, ప్రభాతవార్త:*



సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర అబివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీల కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం దేవరకొండ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పీఏపల్లి మండలం నక్కలపెంట తండా సర్పంచ్ కేతావత్ రవీందర్, వార్డు సభ్యులు ముడవత్ బాలతో పాటు 30 మంది, బాలాజీ నగర్ గ్రామ ఉపసర్పంచ్ మెగావత్ కవితపాండు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలను కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతులకు నిరంతరం కరెంట్ అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందన్నారు. నియోజకవర్గంలో లక్ష 60 వేల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యం అని ఆయన తెలిపారు. రైతులకు అండగా బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అని ఆయన అన్నారు. ప్రతి కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తున్నదని బరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీలో రూ.100 చెల్లించి క్రియాశీలక సభ్యత్వం పొంది మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి రూ.2 లక్షల బీమా చెక్కును అందజేస్తున్నామని అన్నారు. సభ్యత్వాల నమోదులో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో బీఆర్ఎస్ పార్టీ ఉందన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు, పట్టణాల రూపురేఖలు మారిపోయాయని తెలిపారు. ప్రతీ గ్రామంలో పల్లె ప్రకృతి వనం, వైకుంతదామం, డంపింగ్‌యార్డు, రైతు వేదికలను ప్రబుత్వం నిర్మిస్తున్నదని అన్నారు. గ్రామ పంచాయితీల అభివృద్ధి కోసం అధిక మొత్తంలో నిధులు మంజూరు చేస్తున్నామన్నారు. గ్రామాల్లో గతంలో అడుగంటిన చెరువులన్నీ ప్రస్తుతం జలకళతో దర్శన మిస్తునానయని పేర్కొన్నారు. అనేక గ్రామాల్లోనూ ఇంటింటికి మిషన్ భగీరథ పథకం ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందుతున్నదని అన్నారు. ప్రతీ పల్లెకు పక్కా రోడ్డును నిర్మించాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తున్నదని గుర్తుచేశారు. రైతులకు పంట పెట్టుబడిసాయం చేయాలనే దృడ సంకల్పంతో రైతుబంధు, రైతు బీమా వంటి చారిత్రాత్మక పథకాలను సీఎం కేసీఆర్ రూపకల్పన చేశారని అన్నారు. పేదింటి ఆడపిల్లల పెండ్లి కోసం కళ్యాణలక్ష్మీ, షాదీముభాకర్ పథకాల ద్వారా రూ.1,00,116 మేనమామ కట్నంగా ప్రబుత్వం అందజేస్తున్నదని వివరించారు. వితం తువులు, ఒంటరి మహిళలు, దివ్యం గులు, వృద్ధులకు, బీడి కార్మికులకు ప్రబుత్వం పెన్షన్ అంద జేస్తున్నదని అన్నారు. దశాబ్దాల భూవి వాదాలను తెరదించి భూయజ మానులకు హక్కులు కల్పించే లక్ష్యంతో ప్రబుత్వం దరణీ పోర్టల్‌ను రూపొందించిందని తెలిపారు. నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్తిక బరోసా కల్పిస్తున్నదని అన్నారు. దేవరకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నామని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిక ప్రతీ కార్యకర్త, క్రమశిక్షణ నిబద్దతతో దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధిలో బాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగల ప్రతాప్‌రెడ్డి, అర్వపల్లి నర్సింహా, ఎంపీటీసీ పోరం అద్యక్షులు బన్సీలాల్, సర్పంచ్ నగేష్, జటవత్ స్వామినాయక్, గుండాల శ్రీనివాస్‌యాదవ్, కర్నాటి రవికుమార్, మద్దిమడు కర్ణయ్య, కేతావత్ జబ్బార్, రామవత్ కిషన్, బొడ్డుపల్లి కృష్ణ, రహిమ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతిని కుటుంబానికి ఆర్ధిక సాయం

*గుండాల ప్రభాతవార్త:*

గుండాల మండలంలోని సీతారాంపురం గ్రామంలో చనిపోయిన దాయరాముల కుటుంబానికి ఆదివారం ఆలేరు మార్కెట్ మాజీ చైర్మన్ పడాల శ్రీనివాస్ రూ.5వేలు ఆర్ధిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మారాటి బీరప్ప మాట్లాడుతూ.. ఆపద కాలంలో నిరుపేద కుటుంబాలను ఆదుకోవడానికి పడాల శ్రీనివాస్ ముందుకు రావడం అభినందనీయమని కొనియడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ బీజేవైఎం కోకన్వీనర్ విజయ్‌రెడ్డి, నాయకులు దివాకర్‌రెడ్డి, యాదిరెడ్డి వల్లందాస్, ప్రభాకర్, మహంకాళి రమేష్, శ్రీశైలం కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తిమ్మాపూర్ మండల అధ్యక్షుని ఎన్నిక

తిమ్మాపూర్, ప్రభాత వార్త: తిమ్మాపూర్ మండల కేంద్రంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వంతడపుల సంపత్ ఆధ్వర్యంలో సంఘ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి మహేష్, జిల్లా అధ్యక్షులు సాంబారి కొమురయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు సుంచు లత శ్రీ, నాయకులు సంగుపట్ల మల్లేశం, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి కుంబాల లత హాజరైనారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... తిమ్మాపూర్ మండలంలో అంబేద్కర్ యువజన సంఘం బలోపేతానికి కృషి చేయాలని ప్రతి గ్రామంలో కమిటి వేసి అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. ఈ



సందర్భంగా తిమ్మాపూర్ నూతన అధ్యక్షుడిగా పారునంది జలపతి, గౌరవ అధ్యక్షులుగా బొర్ర రవీందర్, గౌరవ సలహాదారులుగా దుర్గం రాయమల్లు, ప్రధాన కార్యదర్శిగా దుర్గం అశోక్, ఉపాధ్యక్షులుగా తూర్పాటి అజయ్, తాళ్ళపల్లి నంద కిషోర్, కార్యదర్శులుగా తాటిపల్లి సంపత్ కుమార్, కండె అజయ్, సంయుక్త కార్యదర్శులుగా ఆసంపల్లి అశోక్, కోశాధికారిగా గాజ సాగర్, ప్రచార కార్య దర్శిగా అలువాల సంపత్, కార్యదర్శి సభ్యులుగా దప్పు తిరుపతి, ఎల్కపల్లి లక్ష్మణ్, గోదారి కనకయ్య ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం సంఘం కోసం కృషి చేసిన కోయడ మురళిని జిల్లా సహాయ కార్య దర్శిగా, మానకొండూరు నియోజకవర్గ ఇంచార్జీగా గంగిపల్లి సంపత్‌ను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కనకం విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి గరిగె ప్రభాకర్, శంకరపట్నం మండల అధ్యక్షులు గొట్టె అర్జున్, ప్రధాన కార్యదర్శి దేవునూరి కుమారస్వామి, కిన్నెర అంజి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మకు చలిబోనాలు

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త : పట్టణంలోని పోచమ్మ ఆలయం వద్దకు వేకువ జామున నుంచే మహిళ భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి చలిబోనాలను భక్తిశ్రద్ధలతో సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మాఘ మాసంలో వచ్చే అమావాస్య తర్వాత గ్రామ దేవత పోచమ్మ తల్లికి చలిబోనాలు సమర్పించడం ఇక్కడ ఆనవాయితీ. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి చేరుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

## అగ్నిపథ్‌లో ఉద్యోగం సాధించిన రాకేష్‌కు ఘనంగా సన్మానం

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలంలోని గంగిపల్లి గ్రామానికి చెందిన బుర్ర రాకేష్ వాలీబాల్ జాతీయ క్రీడాకారుడు, అగ్నిపథ్‌లో ఉద్యోగం సాధించినందుకు గ్రామ ఎంపీటీసీ రంగు భాస్కరచారి ఆదివారం ఘనంగా సన్మానం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ రంగు భాస్కరచారి మాట్లాడుతూ గ్రామానికి చెందిన బుర్ర రాకేష్ జాతీయ స్థాయిలో వాలీబాల్‌లో రాణించి గ్రామానికి మంచిపేరు తీసుకువచ్చాడని అభినందించారు. గ్రామ యువత బుర్ర రాకేష్‌ను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రావుల కొమురెల్లి, బండ రాజిరెడ్డి, మూల హరిగౌడ్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## పోలీస్ అభ్యర్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### -భీం ఆర్మీ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్

కోనరావుపేట,ప్రభాతవార్త




ప్రభుత్వం విడుదల చేసిన పోలీస్ నోటిఫికేషన్లలో చాలా అవకతవకలు జరిగాయని, వీటి పై ప్రభుత్వం వెంటనే స్పందించి పోలీస్ అభ్యర్థులకు న్యాయం చేయాలని భీం ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత నోటిఫికేషన్ కన్న ఈ నోటిఫికేషన్ ఈవెంట్స్ లో కొలతలు ఎక్కువ పెట్టడం వల్ల లక్షలాది మంది పోలీస్ అభ్యర్థులు ఉద్యోగాలకు దూరం కావాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా ఆర్మీకి పెట్టిన నిబంధనలను పోలీస్ సెలక్షన్ పెట్టడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిబంధనల పై పునరాలోచనలు చేసి పోలీస్ అభ్యర్థులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈసమావేశంలో నరేష్, వినోద్,వ,శేఖర్, దేవరాజులు ఉన్నారు.

## అధికారుల అండా

### అక్రమంగా మట్టి దందా..

కోనరావుపేట,ప్రభాతవార్త





కోనరావుపేట మండలం ధర్మారం గ్రామ శివారులో గల పట్టా భూమి నుండి ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ నిర్మాణం క కోసం ఎలాంటి అనుమతులు లేకుండా రెవెన్యూ అధికారుల అండదండలతో అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. ధర్మారం గ్రామ శివారులోని హైదరాబాద్‌కు చెందిన వ్యక్తి ఫంక్షన్ హాల్ నిర్మాణం చేస్తుండగా, దానికి గ్రామానికి చెందిన జేసీబీ సహాయంతో పాటు 18 ట్రాక్టర్లలో మట్టిని తరలిస్తున్నారు. దీంతో అనుమతులు లేకుండా మట్టిని ఎలా తరలిస్తారనే స్థానికులు అధికారులు ఫిర్యాదు చేశారు. దీంతో రెవెన్యూ సిబ్బంది, ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి మట్టిని తరలిస్తున్న వాహనాలను అడ్డుకున్నారు. దీని పై తహసీల్దార్ నరేందర్‌ను వివరణ కోరగా ధర్మారం గ్రామంలో ఫంక్షన్ హాల్‌కు మట్టిని తరలించడంలో ఎవరూ కూడా పర్మిషన్ తీసుకోలేదని, దీనిపై తహసీల్దార్ జేసీబీ, వాహనాలను స్టేషన్‌కు తరలించాలని పోలీసులకు ఆదేశించినట్లు తెలిపారు. దీనికి సహకరిస్తున్న స్థానిక నాయకులతో పాటు అక్రమంగా మట్టిని తరలిస్తున్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## అపూర్వం, సమ్మేళనం

### -- 20 ఏళ్ళకు ఒక్కచోట కలిసిన విద్యార్థులు....

### -- గత స్మృతుల నెమరేత

### -- గురువులకు సన్మానం

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



2002 - 03వ సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు 20 ఏళ్ళ తర్వాత ఒక్కచోట కలిశారు. చిన్న పిల్లల్లా మారి నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. మండలంలోని అలుగునూర్ గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన టీచర్లను సమ్మేళనానికి ఆహ్వానించి వారిని ఘనంగా సన్మానించారు. బడిలో బాల్యాన్ని గుర్తు చేసుకున్న ఎందరో విద్యార్థులు, తమను ఇంత ఎత్తుకు చేర్చిన గురువులకు తాము ఎల్లకాలం రుణపడి ఉంటామని చెప్పారు. తదనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ.... నేటి సమాజంలో మానవతా విలువలు తగ్గుతూ పోతున్నాయని ఆవేదన చెందారు. భవిష్యత్ తరాలకు మంచిని నేర్పే యువతగా మారాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ సల్ల శారదా రవీందర్, కేడీసీసీబి డైరెక్టర్ సింగిరెడ్డి స్వామిరెడ్డి హాజరై వారి బాల్యస్మృతులను వేదికపై పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఘుశంకర్ రెడ్డి, రాజిరెడ్డి, మునయ్య, రమాదేవి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## గవర్నర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

### - బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ

చొప్పదండి ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రప్రథమ పౌరురాలు గవర్నర్ తమిళిసై పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీ నారాయణ డిమాండ్ చేశారు. గవర్నర్‌కు మహిళా లోకానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేకుంటే ఆందోళన కార్యక్రమాలు ఉదృతం చేసి ప్రభుత్వ కార్యకలాపాలు స్తంభింప చేస్తామని అన్నారు. బాధ్యత యుతమైన ఎమ్మెల్సీ పదవిలో ఉండి గవర్నర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్న మహిళా గవర్నర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కౌశిక్‌రెడ్డిని భర్తరఫ్ చేయడంతో పాటు చట్ట పరంగా కేసు నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర పోలీస్‌శాఖకు విజ్ఞప్తి చేశారు.

## సర్పంచ్ వంశీధర్‌రెడ్డిని పరామర్శించిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివిఆర్

మానకొండూర్, ప్రభాతవార్త : మండలంలోని కొండపల్కల గ్రామ సర్పంచ్, మండల సర్పంచ్‌ల ఫోరం



అధ్యక్షుడు నల్ల వంశీధర్‌రెడ్డి తండ్రి రాంరెడ్డి ఇటీవల మృతిచెందారు. ఆదివారం నల్ల వంశీధర్‌రెడ్డి కుటుంబాన్ని కరీంనగర్ సుడా చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు గోపాల్‌రెడ్డి, దేవ సతీష్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తిరుపతి, మన్మథరెడ్డి, బిఆర్ఎస్ మండల నాయకుడు యాదగిరి, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బొల్లం శ్రీనివాస్, గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లగొండ తిరుపతి, దాసరి రాజ్‌కుమార్, దాసరి శీను, సంపత్, మల్లారెడ్డి పాల్గొన్నారు.

## జర్నలిస్టులు కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక కంటి వెలుగు క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు వారి కుటుంబ సభ్యులతో కలిసి జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగు క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి నియోజక వర్గ జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యుల కోసం జనవరి 30, 31 వరకు రెండు రోజుల పాటు ప్రత్యేకంగా కంటి వెలుగు క్యాంప్‌ను స్థానిక ఎంపిడిఓ కార్యాలయాల్లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కంటి వెలుగు క్యాంప్‌లో జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులందరికీ కంటి పరీక్షలతోపాటు, బిపి, షుగర్ టెస్ట్‌లు చేయనున్నట్లు, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని జర్నలిస్టులు సద్వినియోగం చేసు కోవాలని కోరారు.

# అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలి

**-సీపీఎం మండల కార్యదర్శి పాదూరు శశిధర్‌రెడ్డి**



**వేములపల్లి, జనవరి 29 ప్రభాతవార్త:** వేములపల్లి మండలంలో యథేచ్చగా కొనసాగుతున్న అక్రమ ఇసుక రవాణాను అరికట్టి ఆన్‌లైన్ విధానాన్ని పకడ్బందీగా అమలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి పాదూరు శశిధర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల గృహ నిర్మాణానికి, ప్రభుత్వ పథకాలైన రహదారులు, బిల్డింగులు నిర్మించడం కోసం ఇసుక ప్రధాన అవసరం కావడంతో ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వానికి రాబడి వచ్చే విధంగా ఇసుక ఎక్కువ మొత్తంలో ఉన్నటు వంటి వేములపల్లి మిర్యాలగూడ మండలాలలోని మూసి పాలేరు వాగు పరివాహక ప్రాంతాల్లో ఇసుక రీచ్లను ఏర్పాటు చేసి ఇసుక అవసరం ఉన్నటు వంటి వారు చలాన్ ద్వారా డబ్బులు చెల్లిస్తే నేరుగా లబ్ధిదారుని ఇంటికి చేర్చడం జరుగుతుందన్నారు. ఆన్‌లైన్ విధానంతో స్థానిక గ్రామపంచాయతీలతో పాటు ప్రభుత్వానికి ఆదాయం వచ్చే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వ నిబంధనలు బేఖాతారు చేసి స్థానిక ఇసుక మాఫీయా చెల్లించే కాసులకు దాసోహమై అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం మోపాల్సిన అధికారులే అండగా ఉండడం గమనార్హమన్నారు. కొంతమంది ఇసుక బకాసురులు రాజకీయ నాయకులు సంబంధిత ప్రభుత్వ యంత్రాంగం కాసులకు కక్కుర్తి పడి ప్రభుత్వ పరంగా వచ్చేటటు వంటి ఇసుక సరఫరాను వారానికి 15 రోజులకు ఒక్కరోజు అనుమతిస్తూ మిగతా రోజులలో అక్రమ ఇసుక మాఫీయాతో పెద్ద మొత్తంలో మాముళ్ళు మాట్లాడుకుని రేయి పగలు తేడా లేకుండా అధికార యంత్రాంగం కనుసనల్లో వందలాది ట్రాక్టర్ల ఇసుకను తరలించి లక్షలాది రూపాయలను ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. ఇంత జరుగుతున్నా ఇసుక మాఫీయా వెనక అధికారుల అండదండలు ఏ విధంగా ఉన్నాయనేది స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఇసుకను అక్రమంగా తరలించే ట్రాక్టర్ వెళ్లే గ్రామాలలో విపరీతమైన శబ్దానికి నిద్రపోయే పరిస్థితులు లేక ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితి ఉన్నదన్నారు. ఎవరైనా ఇసుక మాఫీయా చేస్తున్న అక్రమ రవాణాపై ప్రశ్నిస్తే పోలీసులు హడావిడిగా దాడులు చేసి నామమాత్రంగా రెండు మూడు ట్రాక్టర్ల మీద కేసులు నమోదు చేసి వాటిని విడిపించాలనే పేరుతో పెద్ద మొత్తంలో డబ్బులు చేతులు మారుతున్నాయన్నారు. అది కూడా అవినీతి అధికారులకే లాభం చేకూర్చుతుందన్నారు. ఇసుకను అక్రమంగా తరలిస్తున్న సమాచారం సంబంధిత అధికారులు తెలియజేసినట్లయితే క్షణాల్లో ఇసుక మాఫీయా చేరవేసి ఫిర్యాదు చేసిన వ్యక్తుల పేర్లను చేరవేసి భౌతిక దాడులు చేస్తామని బెదిరింపులకు గురిచేయడం జరుగుతుందన్నారు. దీనికంతటికి కారణమైన ఇసుక అక్రమ రవాణాను అరికట్టి ఇసుక మాఫీయాకు సహకరించే సంబంధిత అధికార యంత్రాంగంపై తగిన చర్యలు తీసుకోని ఆన్‌లైన్‌ను సక్రమంగా అమలు చేసి ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చూడాలని జిల్లా యంత్రాంగాన్ని ఈ ప్రాంతం ప్రజల తరపున సీపీఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: ఎమ్మెల్సీ కోటిరెడ్డి



**మిర్యాలగూడ రూరల్, జనవరి 29 ప్రభాతవార్త** బీసీ ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి అన్నారు. ఆదివారం బీసీ ఉద్యోగుల ఆధ్వర్యంలో రూపొందించిన 2023 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలు శాసనమండలిలో ప్రస్తావిస్తానన్నారు. బిసి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్ మాట్లాడుతూ బిసి ఉద్యోగులకు పదోన్నతులలో రిజర్వేషను కల్పించాలన్నారు. ఉద్యోగులకు తక్షణమే పిఆర్‌సి కమిటీ ఏర్పాటు ఎన్నికలకు ముందే ప్రకటించాలన్నారు. పాత పెన్షన్ విధానంపై సత్వరమే నిర్ణయం తీసుకోవాలన్నారు. ఇతర రాష్ట్రాల్లో నూతన పెన్షన్ రద్దు చేయడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా సైదులుముదిరాజ్, మాలోతు దశరథనాయక్, శ్రీనివాసాచారి, నాగవెల్లి ఉపేందర్, శ్రీనివాస్ యాదవ్, రాపోలు భాస్కర్, డాక్టర్ సత్యనారాయణ,


## విద్య అవకాశాలపై అవగాహన కలిగియుండాలి



**మిర్యాలగూడ క్రైం, జనవరి 29 ప్రభాతవార్త** భవిష్యత్ తరాలకు విద్య అవకాశాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వ్యాలీ ఓక్ కళాశాల మేనేజింగ్ డైరెక్టర్లు జగన్మోహన్‌రావు, నేతి వంశీధర్లు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని విఘ్నేశ్వర ఎస్టేట్లో ఏర్పాటు చేసిన సెమినార్లో వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో పోటీ ప్రపంచంలో విద్యార్థులకు ఉన్నత విద్య అందించాలంటే తల్లిదండ్రులకు సంపూర్ణమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. జేఈఈ, నీట్, ఐఐటి, శాట్ సీటు దక్కించుకునే స్థాయిలో విద్యార్థులను తీర్చిదిద్దాలని, భావితరాలకు ఆదర్శంగా నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ వైస్ ప్రిన్సిపాల్ వినోద్, పిసికె ప్రసాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి: మరొకరికి గాయాలు

**మిర్యాలగూడ క్రైం, జనవరి 29 ప్రభాతవార్త**



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. గుంటూరు జిల్లాకు చెందిన నూర్‌భాషాకమలహాసన్ అతని భార్యతో అమెరికా నుండి స్వదేశానికి వస్తూ హైద్రాబాద్ నుండి గుంటూరుకు కారులో వెళ్తుండగా నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామ శివారులో ట్రాఫిక్ పోల్‌ను ఢీకొని కారు బోల్తా పడడంతో కమలహసన్(36) అక్కడికక్కడే మృతి చెందగా అతని భార్యకు గాయాలయ్యాయి. మృతుని తండ్రి నూర్‌పాషాజానిమియా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్

## కుక్కడంలో పిల్లి రామరాజుకు ఘన సన్మానం



**మాడ్గులపల్లి, జనవరి 29 ప్రభాతవార్త:** భారతీయ రాష్ట్ర సమితి నల్లగొండ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఆర్‌కెఎస్ ఫౌండేషన్ ఛైర్మన్, మున్సిపాలిటీ 8వ వార్డు కౌన్సిలర్ పిల్లి రామరాజుయాదవ్ తన దినచర్యలో భాగంగా శనివారం రాత్రి త్రిపురారం మండలం చౌళ్ళతండ గ్రామానికి వెళ్లి వస్తుండగా మాడ్గులపల్లి మండలం కుక్కడం గ్రామంలో యువకులు పిల్లి రామరాజు యాదవ్ వాహనాన్ని నిలిపి మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఆర్‌కెఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పేద మధ్యతరగతి ప్రజలకు గ్రామాల అభివృద్ధికి పిల్లి రామరాజుయాదవ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందిస్తూ శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.

## సీపీఎం పాదయాత్రను విజయవంతం చేయాలి



**మాడ్గులపల్లి, జనవరి 29 ప్రభాతవార్త:** మండలంలోని పాములపాడు గ్రామం నుండి మాడ్గులపల్లి మండల కేంద్రం వరకు ఉన్నటు వంటి బీటీ రోడ్డును డబుల్‌రోడ్డుగా విస్తరణ చేయాలని కోరుతూ మాడ్గులపల్లి మండల సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పాదయాత్రను విజయవంతం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. ఆదివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ 30వ తేదీ సోమవారం ఉదయం 10గంటలకు పాములపాడు గ్రామంలో మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగన్న, నల్లగొండ జిల్లా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డిలు ముఖ్యఅతిథిగా పాల్గొని పాదయాత్రను ప్రారంభించి పాల్గొనడం జరుగుతుందన్నారు. మాడ్గులపల్లి మండల కేంద్రం వరకు బీటీ రోడ్డును డబుల్‌రోడ్డుగా విస్తరణ చేయాలని కోరుతూ నిర్వహించే పాదయాత్రలో ఈ ప్రాంత ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఇందుగుల గ్రామపంచాయతీ సర్పంచ్ ఎర్ర కన్నయ్య, సీపీఎం మండల సహాయ కార్యదర్శి పుల్లెంల శ్రీకర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దేవిరెడ్డి అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సదరం శిబిరాల షెడ్యూల్ విడుదల

**త్రిపురారం, జనవరి 29 ప్రభాతవార్త**

వికలాంగులు మీసేవా ద్వారా సదరం శిబిరాలకు హాజరయ్యే స్లాట్ బుకింగ్ షెడ్యూల్‌ను జిల్లా కలెక్టర్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ విడుదల చేసినట్లు ఎంపిడిఓ అలివేలుమంగమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నల్లగొండ జిల్లా ఆసుపత్రిలో సదరం కార్యాలయం వద్ద నిర్వహించే వైకల్య, వైద్య నిర్ధారణ పరీక్షలకు హాజరయ్యే వారు వచ్చే నెలలో ఈ క్రిందమాబడిన తేదీల్లో వైద్య పరీక్షలకు హాజరుకావాలన్నారు. శరీరవైకల్యం ధృవపత్రం కొరకు ప్రతి మంగ, గురువారాలలో (ఫిబ్రవరి7,9,14,16,21,23,28) తేదీల్లో, బుద్ధిమాంద్యం, మానసిక రుగ్మత గల వారు మొదటి బుధవారం(1.2.2023), కంటి రుగ్మత 2వ బుధవారం(8.2.2023),వినికిడి లోపం గల వారు 3వ బుధవారం (15.02.2023) ఈ సౌకర్యాన్ని వినియోగించుకొని ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు మీసేవా స్లాట్‌బుకింగ్ రశీదులో

# రూ.50వేలు విరాళం ప్రకటించిన బీర్ల



**రాజాపేట ప్రభాతవార్త:** రాజాపేట మండలంలోని రఘు నాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసర ప్రాంత గ్రామల ప్రజల పరిపాలన సౌలభ్యం మేరకు గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ ఆదివారం 173వ రోజు చుట్టు ఉన్న గ్రామప్రజల సమక్షంలో కొనసాగుతున్న రిలే నిరాహారదీక్ష పిసిసి ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య దీక్షకి పూర్తిస్థాయిలో మద్దతు తెలుపుతూ.. తనవంతుగా దీక్షకి ఆర్థిక సహాయంగా రూ.50వేలు ప్రకటించారు. ఆయనకి జెఏసీ ధన్యవాదాలు తెలిపారు. దీక్షను ఉద్దేశించి మాట్లాడుతూ.. రఘు నాథపురం గ్రామాన్ని నూతన మండలం ఏర్పాటుకు కృషి చేస్తామని, గతంలో అతితక్కువ గ్రామాలతో నూతన మండల ఏర్పాటు చేసిన ప్రభుత్వం మొన్నటికి మొన్న భూపాల్‌పల్లి జిల్లాలో కేవలం ఎనిమిది గ్రామాలతో నూతనంగా మండలం ఏర్పాటు చేసి గెజిట్ విడుదల చేసిన ప్రభుత్వం రఘునాథపురం గ్రామాచుట్టూ సుమారు పన్నెడు గ్రామాలతో నూతన మండలం ఏర్పాటు చేసుకుని విధంగా కావలసిన సౌకర్యాలు సరిపడు జానాభా భూములు భవనాలు వసతులు ఉన్నప్పటి నూతన మండలం ఏర్పాటులో జ్యాపం జరుగుతోందన్నారు. ప్రభుత్వం ప్రకటనలో నిర్లక్ష్యంగా వైఖరి సరికాదు అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ తనవంతుగా కాంగ్రెస్ పార్టీ దీక్షకి పూర్తి మద్దత్తుగా ఉంటుంది, కాంగ్రెస్ పార్టీ మ్యానిపోస్టులో నూతన మండలం ఏర్పాటు డిమాండ్‌గా చేర్పిస్తానన్నారు. నూతన మండలం ఏర్పాటు దిశగా కాంగ్రెస్ పార్టీ ఉద్యమిస్తుంది అని జెఏసికి అండగా నిలుస్తామని మద్దతు తెలుపుతూ దీక్షకి సంఘిభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, ఆలేరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిరీరాజు వేంకన్న, రాజాపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నేమిల మహేందర్ గౌడ్, తెలంగాణ బిసి సంఘం నాయకులు జూకంటి ప్రవిన్, దూదివేంకటపురం గ్రామ నివాసులు చిమ్మి సత్యనారాయణ, చల్లురు గ్రామ నివాసులు బొంతసుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మండల నాగేశ్వరరావు సంతాప సభ




**అడ్డగూడూరు ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజానాట్యమండలి సీనియర్ కళాకారుడు, కవి, గాయకుడు, పల్లె సుద్దుల గురువు, కోటమర్తి ముద్దబిడ్డ మండల నాగేశ్వరరావు ఇటీవల మరణించగా కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన సంతాప సభలో సిపిఎం యాదాద్రి జిల్లా కార్యదర్శి దాసరి పాండు పాల్గని కామ్రేడ్ నాగేశ్వరరావు చిత్రపటానికి జోహార్లు అర్పించిన అనంతరం మాట్లాడుతూ.. నాగేశ్వ రరావు మరణం పార్టీకి, ప్రజా నాట్యమండలి కళాబృందానికి తీరని లోటని చిన్నతనం నుండే అభ్యు దయ భావజాలంతో పటిట్టన ఎర్రజెండాను విడవకుండా తన తండ్రి తెలంగాణ సాయుధ పోరాట స్వతంత్ర సమరయోధుడు మండల నారాయణ అడుగుజాడల్లో నడుస్తూ కడదాకా కమ్యూనిస్టుగా బతికాడు. మన మధ్యలో లేకపోవడం కళారంగానికి కాకంఉడా సమాజానికి ఎంతో అవ సరం ఉండనని నాగన్న ఆశయాల సాధన దిశగా జిల్లా పార్టీ మండల పార్టీ నాయకత్వం పనిచేస్తుందని కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. తోటి కళాకారులు గిలక త్తుల రమేష్ గౌడ్, నాగేశ్వరరావు మధుర స్మృతులను గుర్తు చేస్తూ పాటలు ఆవిష్క రించారు. ప్రజానాట్య మండలి కళాకారులు భూర్గుల ప్రభాకర్, సిపిఎం మండల కార్యదర్శి బుర్రు అనిల్‌కుమార్, పేరాల యాదగిరి, ఎర్ర అనుదీప్, అవిలమల్లు, చిత్తలూరి కృష్ణ, నాగార్జున్, కళాశ్రీ ప్రవీణ్ నివాళులర్పించారు. అదేవిధంగా అడ్డగూడూరు మండల రైతు సహకార సంఘం పిఎసిఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు హాజరై నాగే శ్వరరావు చిత్రపటానికి పూల మాలవేసి జోహార్లు అర్పించారు. ఆయనతోపాటు బిఆర్ఎస్ నాయ కులు కోటేశ్వరరావు, లతీఫ్, సందీప్, ఎల్లయ్య, నాగేష్, సత్త య్య తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణం



**తుర్కపల్లి ప్రభాతవార్త:** తర్కుపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో ఆదివారం శ్రీ భ్రమ రాంబ మల్లికార్జున స్వామి వారి కళ్యాణోత్సవమును ఆలయ నిర్వహకులు గంధం వీరమల్లప్ప, హరిశంకర్‌లు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం పుణ్యా వాచనం, సంకల్పం, రుద్రాభిషేకం, సహస్రనామ పూజ, గంగా పూజ, రాత్రికి ఒగ్గు కథను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈనెల 30న మహా నైవేద్యం, అగ్నిగుండం, బండ్లు బోనాలు, 31న ఒగ్గు కథ, నాగబలి, బలిచట తిరుగుట, ఫిబ్రవరి 1న ఆవామృతం, చక్ర తీర్థం కార్యక్రమాలు నిర్వహిస్తు న్నట్లు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్య సుశీల, జెడ్పి వైస్ చైర్మన్ బిక్కు నాయక్, వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, సర్పంచ్ పోచమని, టిఆర్ఎస్ యాట యువ నాయకుడు గట్టు తేజస్వి, నిఖిల్, గంధం నాగరాజు, పాల్గొన్నారు.

# పాతగుట్టలో పరమ దినోత్సవం



**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహాస్వామి వారి క్షేత్రం పాతగుట్టలో అధ్యయనోత్సవాల్లో భాగంగా ఆదివారం మూడో రోజు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో గీత ఆలయ, ఏఈవో గజవెల్లి రమేష్ బాబు, ఇతర అర్చకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు బీర్ల సాయం



**రాజాపేట ప్రభాతవార్త:** మండలం దూది వెంకటపురం గ్రామంలో భీమగాని ఆంజనేయులు ప్రమాదానికి గురికాగా ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య ఆదివారం పరామర్శించి ఆర్థిక సహకారం అందించారు. ఎర్రోళ్ల ప్రశాంత్ మృతి చెందగా కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహకారం అందించి ముగ్గురు ఆడపిల్లల చదువులకు సహకారం అందిస్తానని తెలిపారు. ఆదివారం గ్రామంలో ఎస్సీ వాడలో పోచమ్మ గుడి పున: నిర్మాణానికి సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బురిగి పెంటయ్య, ఎర్రోళ్ల బాబు, ఎంపీటీసీ బొంత సుధాకర్, చిమ్మి సత్యనారాయణ, ఇంజ నరేష్, రంగాంజనేయులు, ఎండి.అబ్దుల్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఓగల్ బిక్షపతి శీలం జగన్మోహన్‌రెడ్డి, సాయిమల్లు, యాదగిరి, యాదయ్య, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలకు యువత ప్రాధాన్యత ఇవ్వాలి



**వలిగొండ ప్రభాతవార్త:** క్రీడలకు యువత ప్రాధాన్యత ఇచ్చి, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని రామన్నపేట సీఐ మోతీరాం సూచించారు. ఆదివారం ఏజెఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎద్దులగూడంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంటును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ఏజేఆర్ ఫౌండేషన్ యువత చడు అలవాట్లకు బానిసలు కాకుండా క్రీడాలపై దృష్టి సాధించేందుకు చేస్తున్న ప్రయత్నం అభినందనీయమని ఫౌండేషన్ చైర్మన్ ఎలిమినేటి జంగారెడ్డిని అభినందించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ.. ఏజెఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో ఇకా నుంచి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు సేవా చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ పెండ్యాల ప్రభాకర్, వనగంటి రమేష్, జాంగీర్, బండారు నరేష్, సావా వెంకట్‌రెడ్డి, పాండురంగారెడ్డి, మణిత్‌రెడ్డి, యానాల మోహన్‌రెడ్డి, ఎస్‌కే.ఇబ్రహిం, నాగరాజు, మధు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతిని కుటుంబానికి ఆర్థిక సాయం



**గుండాల ప్రభాతవార్త:** గుండాల మండలంలోని సీతారాంపురం గ్రామంలో చనిపోయిన దాయరాముల కుటుంబానికి ఆదివారం ఆలేరు మార్కెట్ మాజీ చైర్మన్ పడాల శ్రీనివాస్ రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మారాటి బీరప్ప నిరుపేద కుటుంబాలను ఆదుకోవడానికి పడాల శ్రీనివాస్ ముందుకు రావడం అభినందనీయమని కొనియడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ బీజేవైఎం కోకన్వీనర్ విజయ్‌రెడ్డి, నాయకులు దివాకర్‌రెడ్డి, యాదిరెడ్డి వల్లందాస్, ప్రభాకర్, మహంకాళి రమేష్, శ్రీశైలం కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# రెడ్డి రావుల పాలనకు చరమగీతం పాడదాం

### : డిఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షులు డా. విశారదన్ మహారాజ్

పెన్‌పహాడ్, జనవరి 29, (ప్రభాతవార్త):
తెలంగాణలో రెడ్డి, వెలను దొరరావుల పాలనకు చరమగీతం పాడదామని డిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ అన్నారు. శనివారం రాత్రి సింగారెడ్డిపాలెం, పెన్‌పహాడ్ మండల కేంద్రానికి పదివేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర చేరుకున్న సందర్భంగా డిఎస్‌పీ జెండా, శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 శాతం లేని అగ్రకుల దొరల రాజ్యాన్ని దింపి 90 శాతం ఉన్న బీసీ, ఎస్టీ, ఎస్సీల, రాజ్యాన్ని నిర్మించేందుకే ఈ స్వరాజ్య పాదయాత్ర అని అన్నారు. పేద వర్గాలు వారి ఓట్లను అమ్ముకోవద్దని ఓట్లను అమ్ముకోవడం మహాపాపమని తెలిపారు. మన ఓట్లతో మన ప్రభుత్వాన్ని స్థాపించుకుందామన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీలైన సబ్బండ కులాల వారందరం స్వరాజ్యాన్ని సాధించేందుకు ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వరాజ్య పాదయాత్ర ఇన్చార్జి లక్ష్మణ్, డిఎస్‌పీ జిల్లా కన్వీనర్ కిరణ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కొండమీద శ్రీనివాస్, మహారాజ్ డిఎస్‌పీ మండల అధ్యక్షులు సురపల్లి సైదులు, మహారాజ్, డిబిఎస్‌యు జిల్లా కార్యదర్శి దాసరి శ్రీనివాస్, మాదిగ జర్నలిస్టుల పోరం జిల్లా అధ్యక్షులు ఒగ్గు సోమన్న, డిఎస్‌పీ మండల కమిటీ సభ్యులు ఒగ్గు రాజు, ఒగ్గు కిరణ్‌కుమార్, రాంబాబు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత బ్లడ్ క్యాంప్ ఏర్పాటు హర్షణీయం

### బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్

సూర్యాపేట, జనవరి 29, (ప్రభాతవార్త):



పద్మశాలి యువజన విభాగం, లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఉచిత బ్లడ్ క్యాంప్ ఏర్పాటు చేయడం హర్షణీయమని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎపూరు బస్టాండ్ ఎస్‌బిఐ ఎదురుగా పద్మశాలి యువజన సంఘం, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అపోలో డయాగ్నస్టిక్ సెంటర్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత బ్లడ్ చెకప్ క్యాంప్‌కు ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. పద్మశాలి యువజన సంఘం, లయన్స్‌క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఎల్లప్పుడూ తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. అనంతరం పలువురు స్థానిక ప్రజలకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పెండెం చంద్రశేకర్, బీఆర్ఎస్ నాయకులు నేరెళ్ల మధుగౌడ్, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు డాక్టర్ రమేష్‌చంద్ర, జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు ఎల్లె సత్యనారాయణ, అపోలో డయాగ్నస్టిక్ సెంటర్ సూర్యాపేట ఇంచార్జ్ గంజి రామ్‌చరణ్, బీఆర్ఎస్ వార్డు అధ్యక్షులు ఖమంపాటి రేణుబాబు, వాసవి క్లబ్ రాచకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యాదవ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

### ....ఆవిష్కరించిన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే భగత్‌కుమార్

నల్లగొండ కల్చరల్,29జనవరి,(ప్రభాతవార్త):
యాదవ ఉద్యోగులతోపాటు యాదవులంతా ఐక్యతతో మెలిగి హక్కుల సాధన కోసం కృషి చేయాలని నాగార్జున సాగర్ శాసన సభ్యులు నోముల భగత్ అన్నారు. ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని యాదవ సంఘం భవనంలో యాదవ ఉద్యోగుల సంఘం 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ముఖ్యఅతిధిగా విచ్చేసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భగత్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం యాదవుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ఉద్యోగులకు సంబందించిన తన దృష్టికి వచ్చిన ఏ సమస్య ఐనా తాను పరిష్కరిస్తానని తెలిపారు. యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు తరాల పరమేష్ యాదవ్ అధ్యక్షతన జరిగి ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిఐ కొట్టె ఏడుకొండలు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అర్వ అశోక్ కుమార్ యాదవ్, యాదవసంఘం అధ్యక్షుడు లొడంగి గోవర్ధన్‌యాదవ్,ప్రధాన కార్యదర్శి ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్, పల్లెబోయిన కాశీరాములు యాదవ్:, పిల్లి రామరాజు యాదవ్,వెంకన్నయాదవ్, సుదాకర్‌యాదవ్,ఎల్లీయాదవ్, మల్లయ్య యాదవ్, వెంకటేశం యాదవ్, వంగూరి నారాయణ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుల బదిలీలు,ప్రమోషన్లు సజావుగా నిర్వహించాలిః తపస్

జగిత్యాల బ్యూరో,(ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లాలో ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్లు సజావుగా నిర్వహించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జగిత్యాల జిల్లా శాఖ కోరింది. ఈ మేరకు ఆదివారం జెడ్పి క్యాంపు కార్యాలయంలో ఉపాధ్యాయ బదిలీల కమిటీ చైర్మన్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దావ వసంతసురేష్‌కి వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గైడ్లైన్లకు అనుగుణంగా బదిలీలు,ప్రమోషన్ల ప్రక్రియ నిర్వహించాలని జిల్లాలో ఉన్న అన్ని ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని,ఉపాధ్యాయులు మెడికల్ ధృవపత్రాలు పొందే సమయంలోఓ మెడికల్ బోర్డులో ఇబ్బందులు ఎదురుకాకుండా ఏర్పాట్లు చేయాలని,సినియార్టీ లిస్టులను పొరపాట్లు లేకుండా ప్రకటించాలని జిల్లా విద్యాధికారి కార్యాలయంలో అప్పటికప్పుడు తలెత్తే టెక్నికల్,ఇతర సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని,ఈ కౌంటర్ నిత్యం అందుబాటులో ఉండాలని కోరారు. ఉపాధ్యాయ సంఘాలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి కవి సూచనలు సలహాలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షులు ఆయిల్నేని నరేంధర్‌రావు,జిల్లా అధ్యక్షులు బోనగిరి దేవయ్య,ప్రధాన కార్యదర్శి బోయినిపెల్లి ప్రసాదరావు,రాష్ట్ర ఉపాధ్యక్షులు వొడ్నాల రాజశేఖర్,రాష్ట్ర సాంస్కృతిక కన్వీనర్ ఏలిగేటి రాజేంద్రప్రసాద్,జిల్లా కోశాధికారి గడ్డం మహిపాల్‌రెడ్డి,జిల్లా బాధ్యులు పుప్పాల ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణికి సంఘీభావం

### తెలిపిన గొల్లపల్లి పద్మశాలి సంఘం

గొల్లపల్లి,(ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం పిలుపు మేరకు ఛలో జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణికి సంఘీభావంగా ఆదివారం గొల్లపల్లి మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జగిత్యాలకు వెళ్లి శ్రావణికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా గొల్లపల్లి మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు కస్తూరి సత్యం,పట్టణ అధ్యక్షులు అంకం భూమయ్య మాట్లాడుతూ పద్మశాలి కుల బాంధవులు మీ వెంటే ఉంటారని మీకు న్యాయం జరిగే వరకూ పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ యువజన సంఘం అధ్యక్షులు అంకం రవి,గణేష్,రాజు,గుండేటి మనోహర్, ఎల్లె కిరణ్,చౌటుపల్లి రఘునందమ్,ఎనగందుల సాయికృష్ణ, అరుణ్,తదితరులు పాల్గొన్నారు.

# నాగరాజుకు జాతీయ పురస్కారం

కోరుట్ల, (ప్రభాతవార్త



ఆకలి అన్న వారికి అన్నదానం చేస్తూ... రక్తం అవసరమన్న వారికి రక్తదానం చేస్తూ, చేయిస్తూ... బీఆర్ఎస్ పార్టీ యూత్ కార్యదర్శిగా పార్టీ కోసం అహర్నిశలు పనిచేస్తూ, కోరుట్ల సేవాదళ్ సంస్థను స్థాపించి తనవంతు సేవలందిస్తున్న పట్టణానికి చెందిన 30సంవత్సరాల లోపు యువకుడు పుప్పాల నాగరాజు జాతీయ పురస్కారం అందుకున్నాడు. అవార్డు అందు కున్న నాగరాజు మాట్లా డుతూ తాను భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడు తానన్నారు. ఈ కార్యక్ర మంలో గిన్నీస్ వరల్డ్ రికార్డ్ గ్రహీత వంగల శాంతికృష్ణఆచార్య, ప్రపంచ ప్రఖ్యాత నృత్య కళాకారిణి డాక్టర్ వెంపటి శ్రావణి, యువ చైతన్య సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పాలోజు రాజ్‌కుమార్, కల్లెం లక్ష్మణ్, జొన్నగోని యాదగిరిగౌడ్, సొసైటీ అధ్యక్షులు వల్లబోజు మోహన్‌రావు పాల్గొన్నారు.

# డయాలసిస్ సెంటర్ ప్రారంభించాలి

నేరేడుచర్లరూరల్ జనవరి 29 (ప్రభాతవార్త
సూర్యపేట జిల్లా నేరేడుచర్ల మండలకేంద్రంలో డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించాలని డయాలసిస్ పేషెంట్లు నారాయణరెడ్డి, జానీ, పి.కృష్ణయ్యలు కోరుతున్నారు. ప్రజలకు సమీప దూరంలో డయాలసిస్ కేంద్రంలేకపోవడం వలన మూత్రపిండాల వ్యాధిగ్రస్తులు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేరేడుచర్లలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావును, ముఖ్యమంత్రి కెసిఆర్‌ను, ఐటి శాఖ మంత్రి కెటిఆర్‌ను కోరుతున్నారు.

# పేకాట రాయుళ్ల పట్టివేత

వేములవాడ, (ప్రభాతవార్త :
వేములవాడ పట్టణం నాంపల్లిలో బహిరంగ స్థలంలో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు పోలీసులు దాడులు నిర్వహించి ఆరుగురిని పట్టుకున్నట్లు పట్టణ ఇన్స్‌పెక్టర్ వెంకటేష్ తెలిపారు. నాంపెల్లికి చెందిన పులి శ్రీనివాస్, తిప్పాపూర్‌కు చెందిన జవ్వాజి ప్రకాష్, ఇల్లంతకుంటకు చెందిన మామిడి సురేష్, వేములవాడ పట్టణం జాత్రాగౌండ్‌కు చెందిన దొగ్గెల యుగేందర్, కోనరావుపేటకు చెందిన యాస ప్రశాంత్, సిరిసిల్ల సంజీవయ్యనగర్‌కు చెందిన పెరుమాండ్ల ప్రవీణ్‌లను పట్టుకొని వారి వద్ద నుండి రూ.15,950 నగదు, ఆరు మొబైల్ ఫోన్లు, 5 బైక్‌లను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# ఘనంగా మల్లన్న జాతర మహోత్సవం

కోరుట్ల రూరల్, (ప్రభాతవార్త
మండలంలోని సంగెం గ్రామంలో మల్లన్న జాతర మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మల్లన్న స్వామికి ప్రత్యేక పూజలు, పసుపుతో అభిషేకాలు చేపట్టారు. గ్రామస్తులు, భక్తులు పెద్ద ఎత్తున బోనాలతో ఊరేగింపుగా వచ్చి స్వామివారికి సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. ఈ జాతరలో పాల్గొన్న భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు గ్రామ అధ్యక్షుడు సుదవేని భూమయ్య, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## ఆత్మస్థైర్యం కోసం కరాటే దోహదం : మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

*చౌటుప్పల్, జనవరి 29 ప్రభాతవార్త*



విద్యార్థి దశలోనే ఆత్మస్థైర్యం కోసం కరాటే ఎంతగానో ఉపయోగపడుతుందని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. సాయి తైక్వాండో స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం కరాటే బెల్ట్ ఎగ్జామినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించగా ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంతో కలిసి ఆయన బెల్టులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ తాడూరి శిరీష పరమేష్, గాయత్రి కళాశాల కరస్పాండెంట్ సుభాష్‌రెడ్డి, ఊడుగు రమేష్‌గౌడ్, కోచ్ నందగిరి శివసాయి తదితరులున్నారు.

## పేద ప్రజలకు అండ ముఖ్యమంత్రి సహాయ నిధి

*బీబీనగర్, జనవరి 29 ప్రభాతవార్త*



పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి వరప్రసాదమని బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండంలోని కొండమడుగు గ్రామానికి చెందిన అల్లాదుర్గం చైతన్యకు వైద్య ఖర్చుల నిమిత్తం స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరు అయిన రూ.46 వేల సిఎంఆర్ఎఫ్ చెక్కును బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి ఆయన బాదిత కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వాకిటి సత్యనారాయణరెడి , దేశం శ్రీకాంత్, మాజీ ఎంపిటిసి కడెం చంద్రశేఖర్, ఎస్ఎంసి చైర్మన్ కనకబోయిన రాజమల్లేశం, గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి చిన్నగల్ల అశోక్, ఉపాధ్యక్షులు పెంటబోయిన వేణు, నాయకులు మేకల మహేష్‌గౌడ్, బద్దం మాధవరెడ్డి, పెంటబోయిన వెంకటేశం, నంద హరీష్, కనకబోయిన శ్రీరాములు, కాడిగల్ల సురేష్, అల్లాదుర్గం రాజశేఖర్ తదితరులున్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

*బీబీనగర్, జనవరి 29 ప్రభాతవార్త*

బీబీనగర్ మండలంలో ఇటీవల మృతి చెందిన పోతంశెట్టి శ్యామల కుటుంబ సభ్యులను మాజీ సర్పంచు వేణుగౌడ్ పరమార్శించి సొంత నిధులతో సమకూర్చిన ఆర్థిక సహాయంను అందజేశారు. కార్యక్రమంలో సాయి సేవా ట్రస్టు సభ్యులు రామచందర్‌రెడ్డి, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు కడెం బక్కయ య్య, వాకిటి రాంరెడ్డి, గాండ్ల బాలరాజు, ఎర్కలి అశోక్‌గౌడ్, ఆరుమూల్ల పాండు, గాండ్ల రవి తదితరులున్నారు.



## ప్రైవేట్ విద్యుత్ వర్కర్ల సమస్యలను పరిష్కరిస్తాం

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 29 ప్రభాతవార్త*



ప్రైవేట్ విద్యుత్ వర్కర్ల సమస్యలను పరిష్కరిస్తానని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్ పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్‌హాల్‌నందు తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్, టెక్నిషియన్స్ ఫెడరేషన్ వారు ఏర్పాటు చేసిన నియోజకవర్గ 3వ మహాసభ కార్యక్రమంలో ఎమ్మెల్యే సైదిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ వర్కర్ల సంఘం నాయకులు వర్కర్లు ప్రమాదపుటంచున పని చేస్తున్నారని,వారికి ప్రభుత ్వం నుండి బీమా సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేని కోరారు. కాగా స్పందించిన ఆయన ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా కాకుండా ప్రైవేట్ బీమా సంస్థలనుండి బీమా అందించేందుకు సహకారం అందిస్తానన్నారు. పార్టీ సభ్యత్వం పొందిన వారికికూడా బీమాసౌకర్యం ఉందని ఈ విధంగాకూడా బీమా సౌకర్యం కల్పిస్తామని అన్నా రు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ నాయకులు, యూనియన్ సభ్యులు తదితరులు పాలొ్గన్నారు.

## ఘనంగా మార్కండేయ స్వామి రథోత్సవ వేడుకలు



*సంస్థాన్‌నారాయణపురం, జనవరి 29 ప్రభాతవార్త*

సంస్థాన్‌నారాయణపురం మండలం పుట్టపాక గ్రామంలో ఆదివారం నిర్వహించిన శ్రీ శివభక్త మార్కండేయస్వామి కల్యాణ మహోత్స వ వేడులకు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని రాజగోపాల్‌రెడ్డి ప్రారంభించారు. రథోత్స వంలో పాల్గొన్నారు. వేడకల్లో ఉత్స వ కమిటీ ప్రతినిధులు, బిజెపి నాయకులు దోనూరి వీరారెడ్డి, మాజీ సర్పంచు నోముల మాధవరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు అండగా జన చైతన్య ట్రస్ట్

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 29 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని గోవిందాపురం 8వ వార్డులో నివాసం ఉంటున్న జానిగ పిచ ్చయ్య నాగమ్మల కుటుంబం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులతో సతమతమవుతుంది. ఈ విషయం జనచైతన్య ట్రస్ట్ సభ్యుల దృష్టికి రావడంతో ట్రస్ట్ తరపున ఆదివారం వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జగింది. ఈ సందర్భంగా ట్రస్ట్‌సభ్యులు మాట్లాడుతూ సమాజంలోని పేద కుటుంబాలకు అండగా ఉంటూ మా వంతు బాధ్యతగా జన చైతన్య ట్రస్ట్ ద్వారా ఆదుకునేందుకు, సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లపుడు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనచైతన్య ట్రస్ట్ ఫౌండర్ పినపరాళ్ల వంశీ, అధ్యక్షులు పారా సాయి,ఉపాధ్యక్షులు పిల్లి శివశంకర్, సెక్రటరీ దగ్గుపాటి రమేష్, బివి మెడికల్ శ్రీపతి, మార ్క కట్ల కార్తీక్,సాయి తదితరులు పాల్గొన్నారు.



## పోస్టల్ పథకాలపై ర్యాలీ

*గరిడేపల్లి జనవరి 29 ప్రభాతవార్త*



పోస్టల్ శాఖ ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు మండలకేంద్రంలోని ఉప తపాలా కార్యాలయం వద్ద నుండి గ్రామంలో పోస్టల్ ఉద్యోగుల ఆధ్వర ్యంలో ఆదివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్‌పోస్ట్‌మాస్టర్ దారావత్ చందులాల్‌నాయక్, మెయిల్ వర్స ల్ గొల్లపల్లి కోటయ్య మాట్లాడుతూ పోస్టల్‌శాఖ అందించే పథకాలైన పిఎల్ఐ, ఆర్పీఎల్ఐలో తక్కువ ప్రీమియం ఎక్కువ బోనస్ లభిస్తుందని ఈ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వీటితోపాటు పొదుపు పథకాలైన ఆర్డీ, ఎసీ ్బ,ఎస్ఎస్ఏ, టీడీ, సీనియర్ సిటిజన్, ఎన్ఎస్‌సీ,ఎంఐఎస్ పథకాలకు కేంద్ర ప్రభుత్వం భారీగా వడ్డీ రేట్లు పెంచినందున ప్రతి ఒక క్కరు పోస్టల్ పథకాలలో చేరాలని కర పత్రాలను పంపిణీ చేశారు. పిఎంలు నరేష్, వీరాంజనేయులు, బిపిఎంలు పుల్లయ్య, నాగరాజు, రాము, శ్రియాంక, రాంబాబు, ఎబిపిఎంలు మహబూబ్‌ఫాషా, వెంకటాచారి, ఎస్‌కె.సైదులు తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన పోస్టల్ ఉద్యోగులకు ఘన సన్మానం

*గరిడేపల్లి జనవరి 29 ప్రభాతవార్త*



మండలంలోని తాళ్లమల్కాపురం గ్రామంలో బిపిఎంగా విధులు నిర్వహిస్తున్న రాతికింది నరేష్, గరిడేపల్లి ఎస్‌వోలో ఎబిపిఎంగా విధులు నిర్వహి స్తున్న గుండెపురి వీరాంజనేయులు, డిపార్ట్‌మెంట్ పోస్ట్‌మెన్‌గా పదోన్నతి పొందడంతోపాటు మేడారం ఏబిపిఎంగా విధులు నిర్వహిస్తున్న రామనర్సు దాచారం బిపిఎంగా బదిలీ కావడంతో స్తానిక సబ్‌పోస్ట్‌మాస్టర్ దారావత్ చందులాల్ అధ్యక్షతన మండలకేంద్రంలోని సబ్ పోస్టాఫీస్‌లో వీడ్కోలు సమావేశంఏర్పాటు చేసి వారిని ఆదివారం తోటి ఉద్యోగుల ఆధ ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కష ్టపడి చదువుకున్న వారికి పదోన్నతులు లభిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెడ్ పోస్ట మాస్టర్ లక్ష్మినారాయణ, ఎండి.సిరాజుద్దీన్, హుజూర్‌నగర్ సబ్ పోస్ట్‌మాస్టర్ ఖాజామియా, అకౌంటెంట్ రాము,ఉపేందర్‌రెడ్డి, బిపిఎంలు చంద్రయ్య, పుల ్లయ్య, రాము, శ్రీయాంక, ఎస్‌కె.మహబూబ్‌పాషా, వెంకటాచారి,సైదు లు, సంజీవ్, ప్రవీణ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

*నేరేడచర్లరూరల్ జనవరి 29 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పదవీ విరమణ పొందిన ఉద్యోగు లు కోరుతున్నారు. 2004 తర్వాత ప్రభు త్వ ఉద్యోగాలలోనికి వచ్చి పదవీ విరమణ పొందిన వారికి పెన్షన్ విదానాన్ని అప ్పటి రాష్ట్ర ప్రభుత ్వం రద్దు చేసింది. ఇటీవల భారతదేశంలోని అనేక రాష్ట్రాలు పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించారు. ఇటీవల సుప్రీంకోర్టు కూడా పెన్షన్ విధానాన్ని అముల చేయాలని కనీస వేతన చట్టాని ్న అమలు చేయాలని తీర్పునివ్వడం గమనార్హం. అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత ్వం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతున్నారు. దేశానికే రోల్ మోడల్‌గా అనేక సంక్షేమపథకాలను అమలు చేస్తున్నతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని బిఆర్ఎస్ పార్టీ బంపర్ మెజార్టీతో కేంద్రంలో, రాష్ట్రంలో మెజార్టీ సాధించాలంటే సంక్షేమ పథకాలతోపాటు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు.

## స్ఫూర్తి సాహితి సేవారత్న జాతీయ పురస్కారం అందుకున్న శ్రీనివాస్

*మట్టంపల్లి జనవరి 29 ప్రభాతవార్త*

యువ చైతన్య వేల్ఫేర్ సొసైటి స్వచ్చంద సేవా సంస్థ వారు స్వామి వివేకానంద, సుభాష్‌చంద్రబోస్ జయంతి ఉత్స వాల సందర్భంగా 2023 జాతీయ పురస్కారాల ప్రదానోత ్సవాలలో భాగంగా మట్టంపల్లి మండలకేంద్రానికి చెందిన ఆర్టీసి కండక్టర్ కర్ల శ్రీనివాస్‌కు సాహితి సేవారంగంలో సేవలు అందిస్తున్న సందర్భంగా స్ఫూర్తిసాహితి సేవారత్న జాతీయ పురస్కారాన్ని అందజేశారు. హుస్నాబాద్ శాసనసభ్యులు డా.వడితల సతీష్‌కుమార్, ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ బ్రహ్మశ్రీ పోలోజు రాజ్‌కుమార్, గిన్నిస్ వరల్డ్ రికార్డ్ గ్రహీత డా.వంగాల శాంతికృష్ణఆచార ్య, ప్రపరచ ప్రఖ్యాత నృత్య దర్శకురాలు, గిన్నిస్ వరల్డ్ రికార్డ్ గ్రహీత డా.వెంపటి శ్రావణిలు శ్రీనివాస్‌కు సన్మాన పత్రం, మెమొంటోలను అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ స్ఫూర్తి సాహితి సేవారత్న జాతీయ పురస్కారం రావడం తనకెంతో ఆనందంగా ఉందని, ముందు ముందు సాహిత్యరంగంలో అనేక సేవలు అందిస్తానని ఆయన అన్నారు.

# శివ మాలధారణలతో కిటకిటలాడుతున్న శివాలయాలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త :

శివదీక్ష మాఘమాసంలో మొదలై మహాశివరాత్రి వరకు కొందరు మహా మండల దీక్ష 108రోజులు, మండల దీక్ష 41రోజులు, అర్థ మండల దీక్ష 21రోజులుమాలను శివ భక్తులు ధరిస్తారు. శివదీక్షను ధరించిన భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో కఠోర నియమాలతో మాలను ధరించి శివుని ఆరాధిస్తారు. శివరాత్రికి ముందు మాలను ధరించి శివరాత్రి మరుసటి రోజు శివ భక్తులు తమకు ఇష్టమైన శ్రీశైలం, అరుణాచలం, వేములవాడ, కాశి, తదితర పుణ్యక్షేత్రాలకు వెళ్లి శివుడిని దర్శించుకుని అక్కడే మాలను విరమణ చేస్తారు. దీక్షలలో అత్యుత్తమైనది శివదీక్ష. సుల్తానాబాద్ మండలంలోని కనుకుల గ్రామంలో



పార్వతి మహాదేవ శివాలయంలో అర్చకులు మహదేవ శర్మ ఆధ్వర్యంలో రథ సప్తమి రోజున శివ భక్తులు శివదీక్ష తీసుకున్నారు. శివమాల ధారణలతో శివాలయాలు కిట కిట లాడుతున్నాయి. లయకారుడైన శివుడి రూపం ధరిస్తే మోక్షం కలుగుతుందని భక్తుల నమ్మకం, అందుకే శుభకరుడైన మహా శివుడిని భక్తులు కొలుస్తారు.

## జమ్మికుంట మండల గ్రామ రెవెన్యూ సహాయకుల నూతన కార్యవకర్గం ఎన్నిక

### -- గ్రామ రెవెన్యూ సహాయకుల మండల అధ్యక్షునిగా కూతురు సంజీవ్

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మండల గ్రామ రెవెన్యూ సహాయకుల నూతన కార్యవర్గాన్ని స్థానిక తహశీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జమ్మికుంట మండల రెవెన్యూ సహాయకుల సంఘం అధ్యక్షునిగా కూతురు సంజీవ్, ఉపాధ్యక్షురాలుగా భోగం తరంగిణి, కోశాధికారిగా మ్యాకమల్ల నవీన్, కార్యవర్గ సభ్యులుగా బిట్ల రమేష్, విజయగిరి, రాజేందర్, కుర్రె నరేష్, నమ్మకాయల రాజు, కొలుగూరి మేరిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గం మాట్లాడుతూ.... మాపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామ రెవెన్యూ సహాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండలంలోని గ్రామ రెవెన్యూ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితురాలకు చిన్ననాటి స్నేహితుల చేయూత

### -రూ.50 వేలు నగదును అందజేసిన స్నేహితులు

కోనరావుపేట,ప్రభాతవార్త



చిన్ననాటి స్నేహితురాలకు కష్టం వచ్చిందని,తెలుసుకోని అండగా ఉంటామని ముందుకు వచ్చారు. ప్రార్థించే పేదువుల కంటే, సాయం చేసే చేతులు మిన్న అన్న చందంగా స్నేహితులందరూ కలిసి కష్టంలో ఉన్న స్నేహితురాలుకు రూ.50 వేల నగదును అందజేశారు. కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన మందాల మమత భర్త సంతోష్‌కు రెండు కిడ్నిలు చెడిపోయి,మంచం పట్టాడు. ఈ విషయం తెలుసుకున్న నిమ్మపల్లిలో పదో తరగతి వరకు చదువుకున్న 2005-06 బ్యాచ్‌కు చెందిన స్నేహితులు కలిసి, మమతకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మండల వైస్ ఎంపీపీ వంగపల్లి సుమలత మాట్లాడుతూ మమత తమతో చదువుకుందని, తనకు కష్టం వస్తే తామంతా అండగా ఉంటామని ముందుకు రావడం జరిగిందన్నారు. ఈ ఆర్థిక సాయంతో పాటు భవిష్యత్తులో ఎలాంటి ఆపద వచ్చిన తాము అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కాగా తోటి స్నేహితులు ఆపదలో ఇలా అండగా ఉండడంతో మమత కన్నీటి పర్యంతమైంది. ఆమె వెంట కాంగ్రెస్ యూత్ నాయకుడు భూమేష్‌తో పాటు యువకులు ఉన్నారు.

## గ్రామ దేవతపోచమ్మ గుడికి శంకుస్థాపన

ప్రభాతవార్త,గంగాధర.



గంఆధర మండలం ర్యాలపల్లి గ్రామ పంచాయితీ కురుమపల్లిలో దేవత పోచమ్మ గుడికి కురుమ సంఘం ఆద్వర్యంలో శంకుస్థాపన చేసినట్లు సంఘం అధ్యక్షులు మొట్టే ఓదేలు ఆదివారం తెలిపారు. గ్రామ దేవతగా కొలిచే పోచమ్మ గుడి నిర్మాణంలో బాగస్వాములు అయిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞత తెలిపారు. ఈకార్యక్రమంలో సంఘం ప్రధానాకార్యదర్శి కమాలకర్ కురుమ సంఘం కరీంనగర్ అధ్యక్షులు విజయ:కుమార్ కురుమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## చిరుతల రామాయణ కళాకారులకు పదివేల ఆర్థిక సాయం అందజేసిన బొద్దుల

ఎలిగేడు,ప్రభాతవార్త :



మరుగున పడుతున్న చిరుతల రామాయణాన్ని ముందు తరాలకు అందించేందుకు చిరుతల రామాయణ కళాకారులు శిక్షణ తీసుకోవడం అభినందనీయమని కేసీఆర్ సేవాదలం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ అన్నారు. ఆదివారం జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో పోచమ్మ పూజా కార్యక్రమంలో పాల్గొని కళాకారులకు పదివేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 7000 సంవత్సరాల క్రితం త్రితయుగంలో జరిగిన రామయాణనన గాథను భవిష్యత్ తరాలకు అందించాలనే తపనతో కళాకారులకు శిక్షణ ఇస్తున్న సత్తార్ బాయ్‌ని అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు చాతల్లకాంతయ్య, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు దండ వెంకటేశ్వర్లు సొల్లు శ్యామ్,లింగయ్య, అంజయ్య, స్వామి,లచ్చయ్య,కాంతయ్య, కళాకారులు,మహిళలు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమాన్‌పూర్ సర్పంచ్ నీలం సరిత శ్రీనివాస్ పిలుపునిచ్చారు. నేటి నుంచి ప్రజల సౌకర్యార్థం కమాన్‌పూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించబడుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

బుగ్గారం,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన ఉపారపు దానియల్ (40) చిన్నాపూర్ గ్రామంలోని పిల్లిగుండ్ల గుట్ట వద్ద చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు వివరాల ప్రకారం దానియల్ నిత్యం కూలి పనిచేసి జీవించేవాడని,అతనికి ఇద్దరు పిల్లలు, బార్య ఉన్నారని శవాన్ని శవ పంచనామా నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బుగ్గారం ఎస్సై అశోక్ తెలిపారు.


## బహుజన వాదానికి బిఆర్ఎస్‌కు సంబంధం ఏంటి ?

మంథని - ప్రభాతవార్త

బహుజన వాదానికి బిఆర్ఎస్ పార్టీకి ఏం సంబంధం ఉంటుందని కాం గ్రెస్‌పార్టీ బిసిసెల్ నియోజకవర్గం అధ్యక్షుడు గోటికార్ కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. తమ నాయకుడు ఎమ్మెల్యే శ్రీధర్‌బాబును ప్రతిసారి బిఆర్ఎస్ నాయకుడు కులం పేరుతో ధూషించటం సరికాదని అదేవిధంగా బహుజన వాదం బిఆర్ఎస్ పార్టీకి స్వంతం కాదని బిఆర్ఎస్ పార్టీ దొరల పార్టీ అని ఆయన అన్నారు. బహుజన వాదం పేరుతో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పట్ల అనుచితంగా మాట్లాడితే తాము సహించేది లేదని నియోజకవర్గం ప్రజలకు ఎవరు ఏమిటో అంతా తెలుసునని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు సరైన తీర్పు ఇస్తారని ఆయన అన్నారు.

## గడువు తీరిన శీతల పానీయాల విక్రయాలు

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణంలోని పలు దుకాణాల్లో గడువు తీరిన శీతల పానీయాలను విక్రయి స్తున్నారు. పట్టణంలోని కిరాణ దుకాణాల్లో, బేకరిల్లో, పాన్ షాపుల్లో గడువుతీరిన శీతల పానీ యాలతో పాటు తిను బండా రాలను విక్రయి స్తున్నారు. గడువుతీరిన శీతల పానీయాలను సేవించిన వారికి ఆరోగ్యం చెడిపోయే ప్రమాదం ఉంది. దీనిపైన ఫుడ్ ఇన్స్‌స్పెక్టర్, ఫుడ్ సేఫ్టీ అధికారులు దృష్టిసారించి గడవుతీరిన వాటిని విక్రయిస్తు వారిపైన చర్యలు తీసుకోవాలని మంథని ప్రజలు కోరుతున్నారు.

## శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్‌గా గుర్రం మల్లారెడ్డి

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామాల్లోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్‌గా గుర్రం మల్లారెడ్డిని రెండోసారి ఎన్నుకున్నట్లు పాలకవర్గం ప్రక టించారు. దేవస్థానం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ ప్రతి కార్యక్ర మాన్ని విజయవంతంగా నిర్వహి స్తున్నందున చైర్మన్‌గా రెండోసారి అవకాశం ఇచ్చారని తెలిపారు. సభ్యులుగా బద్దం మల్లారెడ్డి, సామ రాజేశ్వర్‌రెడ్డి, పెద్ది రాజేశం,ఏలేటి మల్లారెడ్డి,కోమటిరెడ్డి కిషన్‌రెడ్డి, గడ్డం మహిపా ల్‌రెడ్డిలను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సింగిరెడ్డి, ఎల్లవ్వా, రాజేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,తిరుపతిరెడ్డి, మహిపాల్‌రెడ్డి, కుమార్‌స్వామి, వెంకట్‌రెడ్డి,రాజేశ్వర్‌రెడ్డిలతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చేపలు పట్టడానికి వెళ్లి వ్యక్తి మృతి

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన కోటరాజు 40 అనే వ్యక్తి శనివారం సాయంత్రం చేపలు పట్టడానికి ఇంటిలో నుండి వెళ్లి చెరువులో పడి మృతి చెందినట్లు జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మృతుడు చేపలకు వెళ్లి ఎంతకు తిరిగి రాకపోవడంతో చెరువు దగ్గరికి వెళ్లి చూడగా చెప్పులు ఉండగా అనుమానంతో చెరువులో వెతికించగా శవం దొరికింది అన్నారు. మృతుడు భార్య కోట స్వప్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# చర్లగూడ ప్రాజెక్టుకు అంశాలస్వామి పేరు పెట్టాలి

*మర్రిగూడ, జనవరి 29 ప్రభాతవార్త*

ఫ్లోరోసిస్ సమస్యపై నిరంతరం పోరాటం సాగించిన అంశాలస్వామి స్మారకార్థం మండలంలోని శివన్నగూడెం(చర్లగూడ) ప్రాజెక్టుకు అంశాలస్వామి పేరు పెట్టాలని ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి అధ్యక్షుడు కంచుకట్ల సుభాష్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంశాలస్వామి పేరు చెప్పగానే ఫ్లోరోసిస్ సమస్య గుర్తుకు వస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించడానికి ఫ్లోరోసిస్ సమస్య ప్రధానమైనదన్నారు. చర్లగూడ ప్రాజెక్టు సాధన గురించి అంశాల స్వామి ఎనలేని కృషి చేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తరువాత నాటి ఉద్యమ నాయకుడు, నేటి ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రాజెక్టు శంఖుస్థాపన కార్యక్రమం రోజు కూడా అంశాలస్వామి పాల్గొన్నారన్నారు. ఫ్లోరోసిస్ సమస్యను మరోసారి ప్రపంచానికి తెలియజేయడానికి అంశాలస్వామి వారణాసిలో



ఎంపిగా పోటీ చేశారని గుర్తు చేశారు. నల్లగొండ జిల్లాకు రక్షిత మంచినీళ్ల ఇవ్వాలని, వికలాంగులకు రూ. 5 - 10 వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేసేవారని ఫ్లోరోసిస్ వికలాంగుల కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని ఎప్పుడూ మాట్లాడుతుండేవాడన్నారు. నల్లగొండ జిల్లాకు మిషన్ భగీరథ నీళ్లు అందే విధంగా చర్లగూడ ప్రాజెక్టు సాధనలో ఆయన కీలకపాత్ర పోషించాడన్నారు. ఫ్లోరైడ్ విముక్తికై అలుపెరగని పోరాటం చేసిన అంశాలస్వామి ఆత్మ క్షోభించకుండా ఉండాలంటే సీఎం కెసిఆర్ చర్లగూడ ప్రాజెక్టుకు అంశాలస్వామి పేరు పెట్టాలని న్నారు. అంశాలస్వామి అకాల మరణం యావత్ జిల్లా ప్రజలను దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. ఆయన మరణం జిల్లా ఫ్లోరోసిస్ వ్యాధికి గురైన భాదితులకు తీరని లోటన్నారు. ఫ్లోరోసిస్ సమస్యపై సుదీర్ఘ పోరాటంలో భాగంగా రాజకీయ మహానేతలు వాజ్‌పేయి. పీవీ నర్సింహారావు, ఐకె గుజ్రాల్, దేవగౌడ, చంద్రశేఖర్, ఎల్‌కె అద్వానీ, సుష్మాస్వరాజ్, బండారు దత్తాత్రేయ, చంద్రబాబునాయుడు, రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, గవర్నర్లు కెఎల్ నర్సింహ, రాష్ట్రపతి అబ్దుల్ కలాంలను కలిసి ఫ్లోరైడ్ సమస్య తీవ్రతను వారికి స్వామి తెలియజేశాడన్నారు.

# అధ్వాన్న రోడ్డుతో ఎన్నాళ్లీ అవస్థలు

*నడిగూడెం, జనవరి 29 ప్రభాతవార్త*

మండలంలోని నారాయణపురం గ్రామ క్రాస్‌రోడ్డు నుండి కిలోమీటర్ దూరం ఆర్అండ్‌బి రోడ్డు అధ్వాన్నంగా తయారైంది. గుంతలు పడి కంకరతేలి జనం రాకపోకలకు ఇబ్బందిగా మారింది. అధ్వాన్న రోడ్డుతో ఎన్నాళ్లు ఈ అవస్థలు పడాలని వాపోతున్నారు. బీటీ రోడ్డు నిర్మించాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలుమార్లు ఆందోళనలు చేపట్టినప్పటికీ అది కారులు స్పందించడం లేదు. గత నాలుగైదేళ్లుగా ప్రయాణీకుల రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు. వల్లాపురం నుండి చెన్నకేశవాపురం వరకు బిటి రోడ్డు నిర్మించి నారాయణపురం గ్రామంలో



కిలోమీటర్ దూరం రోడ్డు నిర్మాణం వదిలేశారు. కారణాలను అధికారులు దాటవేస్తున్నారని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్ అన్నారు. నిత్యం ఈ రహదారి గుండా మండలంలోని వివిధ గ్రామాలకు అదే విధంగా ఖమ్మం జిల్లాలోని పలు గ్రామాలకు ప్రజలు ప్రయాణిస్తుంటారు. అధ్వాన్నంగా ఉండడంతో అవస్థలు తప్పడం లేదు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశాల్లో ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తెచ్చినప్పటికీ ఫలితం లేకుండా పోతుంది. తెలియని వారు గుంతల్లో గుద్దుకుని కిందపడిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. వెంటనే అధికారులు స్పందించి మిగిలిపోయిన కిలోమీటర్ దూరం బిటి రోడ్డు నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

# కోదాడ పట్టణాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా

*కోదాడ రూరల్, జనవరి 29 ప్రభాతవార్త*

కోదాడ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని 18వ వార్డులో రూ. 18 లక్షలు, 6వ వార్డులో రూ. 16.50 లక్షలు, 19వ వార్డులో రూ. 19.05 లక్షలు, 26వ వార్డులో రూ. 13 లక్షలు, 27వ వార్డులో రూ. 13 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లు, డ్రైనేజి పనులకు ఎమ్మెల్యే శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్ల రూపాయల వ్యయంతో కోదాడలో సీసీ రోడ్లు, డ్రైనేజిలు నిర్మిస్తున్నామని ఆయన తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలవుతున్నాయన్నారు. స ంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశానికే దిక్సూచిగా మారిందన్నారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో సమస్యలను గుర్తించి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలన్నారు. పట్టణంలో మౌళిక వసతులను కల్పించడంతో పాటు పచ్చదనాన్ని పెంపొందించాలనే దృడసంకల్పంతో పట్టణ ప్రగతి, హరితహారం కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. కోదాడ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీల జాబితాలో చేర్చేందుకు ప్రజల సహకారం అవసరమన్నారు. ఈ




కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మ మధుసూదన్, చందు నాగేశ్వరరావు, కల్లూరి పద్మజ, కందుల చంద్రశేఖర్, కోట మధుసూదన్, అపర్ణ వెంకట్, ఫాతిమా ఖాజా, మైసా రమేష్, చందర్‌రావు, బెజవాడ శిరీష శ్రవణ్, కందుల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

*హుజూర్‌నగర్ జనవరి 29 ప్రభాతవార్త*

మహిళల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో అనేక పథకాలు అమలు చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే కా ్యంప్ కార్యాలయంలో హుజూర్‌నగర్ పురపాలకసంఘం మెప్మాలో పని చేస్తున్న ఆర్పీలు ఎమ్మెల్యే సైదిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి తమ సమస్యలను సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లి చొరవ చూపాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ సంఘాలకు రూ.10 లక్షలు వడ్డీలేని రుణం ఇస్తున్న ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దే అన్నారు. పట్టణంలోమహిళ సంఘాల సంక్షేమానికి విశేష సేవలు అందిస్తున్న ఆర్పీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆర్పీలు పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ నాయకులు, ఆర్పీ సిబ ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్దే లక్ష్యంగా నిరంతర కృషి : ఎమ్మెల్యే కూసుకుంట్ల

*సంస్థాన్‌నారాయణపురం, జనవరి 29 ప్రభాతవార్త*



జుగ్రామాల అభివృద్దే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నట్లు మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మండలంలోని లచ ్చమ ్మగూడెం, చిల్లాపురం, వావిళ్లపల్లి, జనగాం, కొత్త గూడెం గ్రామాల్లో పలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆయన శ్రీకారం చుట్టారు. లచ్చమ్మ గూడెంలో రూ.75 లక్షలు, చిల్లాపురంలో రూ.55 లక్షలు, వావిళ్ల పల్లిలో రూ.50 లక్షలు, జనగాంలో రూ.60 లక్షలు, కొత్తగూడెంలో రూ.60 లక్షల నిధులతో చేపట్టిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజి, సిసి రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గ్రామాల్లో మౌళిక సమస్యలను పరిష్కరించేందుకు ప్రధాన్యత క్రమంలో పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశం గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు ఇచ్చిన హామీని అమలు చేయాలి

*మోత్కూరు, ప్రభాతవార్త :*



మునుగోడు ఎన్నికల్లో చేనేత కార్మికులకు ఋణమాఫీ చేసిన విధంగా ఎన్నికల అనంతరం రాష్ట్రంలోని చేనేత కార్మికుల వ్యక్తి గత ఋణాలు మాఫీ చేస్తామని నూలుపై ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీని నాలుగు కేజీల నుండి 6 కేజీలకు పెంచడమే కాక సబ్సిడీ జమ అయ్యే విధంగా చూస్తామని చేనేత మంత్రి కేటిఆర్ ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు కోరారు. పాలడుగు గ్రామంలో చేనేత కార్మికుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ .. ప్రభుత్వం నూలు, రంగులు, రసాయనాలు, నేసిన బట్టలపై కూడా జీఎస్టీ పేరుతో పన్నులు వసూలు చేసి చేనేత రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని ఆయన విమర్శించారు. చేనేతపై జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలని, రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం చేనేతకు చేయూత, చేనేత మిత్ర, చేనేత భీమా లాంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నప్పటికి అవి సక్రమంగా అందడం లేదని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు చింతకింది సోమరాజు, జల్లా గణేష్, జల్లా వెంకటయ్య, చింతకింది లక్ష్మి, జల్ల శాంతమ్మ, వడ్డెపల్లి లక్ష్మణ్, జల్ల పల్లవి, తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్‌లో పుస్తకాలు పంపిణీ

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండలంలోని రఘునాధపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వస్తున్న ఓపెన్ స్కూల్ తరగతులలో ఆదివారం పాఠ్య పుస్తకాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్, పాఠశాల ప్రధానో పాధ్యాయులు గాయం బాల్‌రెడ్డి పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. విద్యా ర్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఓపెన్ స్కూల్లో మంచి భవిష్యత్తు ఉందని దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కోఆర్డినేటర్ ఎం.ఆంజనేయులు, ఓపెన్ స్కూల్ ట్యాటర్లు బింగి భాస్కర్, కె.సత్యనారాయణ, కీసరి రమేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.